# నిరుద్యోగులకు పరిశ్రమల స్థాపనపై అవగాహన



16లో...

**అవగాహన సదస్సును సద్వినియోగం చేసుకోవాలి**

**ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

*ములుగు, డిసెంబర్ 13, ప్రభాతవార్త :*

ములుగు జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు పిఎంఈజీపి పథకంపై ఈ నెల 15న శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఈ అవగాహన సదస్సు కార్యక్రమాన్ని డైరెక్టర్ కెవిఐసి పీఎంఈజిపి హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని అన్నారు. అవగాహన




వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 14, డిసెంబర్ 2023 | 16 పేజీలు




# ప్రజా పాలనపై....... ఫోకస్

2లో..

- సీఎం రేవంత్ మంత్రుల టీం బిజీ బిజీ
- ఓరుగల్లులో అధికారులతో రివ్యూలో ఎమ్మెల్యేలు
- నేడు అసెంబ్లీలో గళం విప్పనున్న ఓరుగల్లు మంత్రులు, ఎమ్మెల్యేలు

*హన్మకొండ, ప్రభాతవార్త ప్రతినిధి*

తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వంలోని మంత్రులు,ఎమ్మెల్యేలు ప్రజా పాలనపై దృష్టి సారించారు.గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ప్రభుత్వం చేపట్టిన ప్రజా వ్యతిరేక విధానాలకు తెలంగాణ ప్రజలు స్వస్తి పలికి మార్పు కోరుకుని హస్తం పార్టీకి పట్టం కట్టారు.కాగా ఎన్నికల సమరంలో సోనియాగాంధీ కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఆరు గ్యారంటీలను విడుదల చేయగా పథకాలకు ఆకర్షితులైన తెలంగాణ ప్రజానీకం రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని నమ్మి పట్టం కట్టారు.ఎన్నికల కాంగ్రెస్ బహిరంగ సభలో పిసిసి అధ్యక్షుడు,ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి,కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు ఆరు గా ్యరంటీలను గడప గడపకు తీసుకెళ్లడంలో విజయం సాధించారు. అంతే కాకుండా సీఎం రేవంత్‌రెడ్డి తనదైన శైలిలో బిఆర్ఎస్ ప్రభుత్వం వ్యతిరేక విధానాలపై ఎండగట్టడంపై సక్సెస్ అయ్యారు.కాగా తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యమకారులను విద్యా వంతులను మేధావులను ప్రజాసంఘాలు,నిరుద్యోగ విద్యార్థులను,రైతులను మద్దతు కొరడంలో సఫలికృతమయ్యారు.దీంతో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం ఇవ్వగా సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీలపై దృష్టి సారించి ప్రజా పాలనపై ఫోకస్ పెట్టారు.అధికారం చేపట్టిన వెనువెంటనే సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీల అమలపై సంతకం చేసి రెండు గ్యారంటీలైన మహలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఆరోగ్య శ్రీ బీమా రూ.5లక్షల నుండి పది లక్షలకు పెంపు పథలను అమలులోకి తీసుకొచ్చారు.మిగత నాలుగు పథకాలను వంద రోజులలోపే అమలు చేస్తామని హామీ ఇచ్చారు.అలాగే ప్రగతి భవన్‌ను....

మహాత్మాజ్యోతిరావు పూలే భవనంగా మార్చి ప్రజావాణి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.సీఎం రేవంత్‌రెడ్డి ప్రజా పాలనపై ఫోకస్ పెట్టగా మంత్రులు వారి వారి శాఖలఅధికారులతో రివ్యూ నిర్వహిస్తు బిజీ అయ్యారు. అందులో భాగంగానే ఓరుగల్లు ఈస్ట్ ఎమ్మెల్యే,రాష్ట్ర అటవి,పర్యావరణ,దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ ప్రజాపరిపాలన భవనంలో మంగళవారం రోజు ప్రజల నుండి వినతులు స్వీకరించి అధికారులతో సమావేశంపై రివ్యూ నిర్వహించారు.

వివరాలు 16 లో..

# కొత్తరేషన్ కార్డులపై ... కోటి ఆశలు





16 పేజీలో...

- ఏండ్లుగా పెండింగ్‌లో వేలాది దరఖాస్తులు
- ఎదురు చూస్తున్న ఎందరో నిరుపేదలు
- ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందక అర్హుల ఇబ్బందులు

*ప్రభాత వార్త ప్రతినిధి, వరంగల్*

రాష్ట్రంలో ఇటీవల కొత్త ప్రభుత్వం ఏర్పాటుతో మళ్లీ కొత్త రేషన్ కార్డులపై ప్రజల్లో కొండంత ఆశలు చిగురిస్తున్నాయి. కాంగ్రెస్ సర్కారు ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాల హామీతో అధికారంలోకి రాగా, వీటిని వీలైనంత త్వరగా అమలు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. అయితే ప్రభుత్వ పథకాలు అమలు చేసే ఆయా పథకాలకు రేషన్ కార్డులు కీలకమైతే మాత్రం తమకు నిరాశ తప్పదని, వాటిని ఇప్పటి వరకు పొందని వారు ఆందోళన చెందుతున్నారు. దీనికి కారణం పది సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు న్యాయం జరిగేలా రేషన్ కార్డులను ప్రక్షాళన చేసి నిరుపేదలకు కొత్త రేషన్‌కార్డులు అందిస్తామని గత ప్రభుత్వం ప్రజలను మభ్య పెట్టిన విషయం తెలిసిందే. కాగా ప్రస్తుతం ఏర్పాటైన కొత్త

# అంకితభావంతో ప్రజలకు.... సేవలందించాలి

**జిల్లా ఎస్పి సంగ్రామ్‌సింగ్‌జి పాటిల్**




*మహబూబాబాద్,డిసెంబర్13,ప్రభాతవార్త*

జిల్లా పోలీసులు ప్రజలపట్ల అంకితభావంతో ఉంటూ వారికి సేవలందించాలని జిల్లా ఎస్పి డాక్టర్ సంగ్రామ్‌సింగ్‌జిపాటిల్ అన్నారు. బుధవారం టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఎస్పి మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికల్లో పోలీస్ అధికారులు, సిబ్బంది ఎంతో ప్రతిష్టాత్మకంగా విధులు నిర్వహించారని వారికి అభినందనలు తెలిపారు. ఇదేవిధంగా మున్ముందు విధులు నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకరావాలని అన్నారు. అనంతరం జిల్లా పోలీస్‌స్టేషన్‌లలో అమలు పరిచే 17ఫంక్షన్ వర్టికాల్స్ గురించి ఆయా సంబందిత వర్టికల్ ఇంచార్జ్ అధికారితో మాట్లాడించి ఏమైనా లోటుపాట్లపై చర్చించారు. ప్రతి పోలీస్‌స్టేషన్‌లో అన్ని ఫంక్షన్ వర్టికల్స్ అమలయ్యేలా చూడాలన్నారు. ముఖ్యంగా రెసిప్షన్ సెంటర్, ఈకాప్‌రైటర్స్, కోర్టు డ్యూటి ఆఫీసర్స్ చేయు


# ప్రజా పాలనపై ఫోకస్

**మొదటి పేజి తరువాయి :**

ఒరుగల్లు ఉమ్మడి జిల్లా ప్రగతి మహిళ ఫైర్ బ్రాండ్ ్స మంత్రులు సురేఖ, సీతక్కపైనే... ఒరుగల్లు ఉమ్మడి జిల్లా నుండి మంత్రులు పదవులు పొందిన మహిళ ఫైర్ బ్రాండ్స్ మంత్రి పదవులు దక్కించుకున్న కొండా సురేఖ, దనసరి సీతక్క,ఒరుగల్లు ఉమ్మడి జిల్లాలోని అధికార పార్టీ ఎమ్మెల్యేపైన ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు.వీరి సారధ్యంలో ఒరుగల్లు ఉమ్మడి జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ది చెందు తుందని నాడుసుపరిపాలనను అందించిన సమ్మక్క సారలక్కలను స్పూర్తిగా తీసుకొని వీరి ఇరువురి సారధ్యంలో ఉమ్మడి ఒరుగల్లు జిల్లా సార్వతోముకాభివృద్ది చెందుతుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.







**ఎమ్మెల్యేలు నాయిని,రేవురి,నాగరాజు**

**అధికారుల రివ్యూలో బిజీ బిజీ...**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి,పరకాల ఎమ్మెల్యే రేవురి ప్రకాష్‌రెడ్డి,వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు వారి నియోజకవర్గ కేంద్రంలోని క్యాంప్ కార్యాలయాల్లో గత రెండు రోజులు వివిధ శాఖల అధికారులతో రివ్యూ నిర్వహించి సమీక్ష సమావేశాలు జరిపి నియోజకవర్గ పరిస్దితులపై ఆరా తీసిభవిష్యత్ అభివృద్ధి కార్యచరణపై దృష్టి సారించారు.కాగా నేటి నుండి 18వరకు జరిగే అసెంబ్లీ సమావేశాలలో తమ తమ నియోజక వర్గాల ప్రజల పక్షన తమ బాణినివినిపించడానికి సిద్దం అవుతున్నారు.

## కార్మికులకు ఇచ్చిన హామీలను కొత్త ప్రభుత్వం అమలు చేయాలి

**నల్లగొండ అర్బన్, డిసెంబర్ 13,ప్రభాతవార్త:**

గత ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వా న్ని డిమాండ్ చేశారు. బుధవారం నల్లగొండలో జరిగిన ఏఐటియుసి జిల్లా ఆఫీసర్ బేరర్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టోలో చేర్చిన విధంగా అసంఘటిత రంగా కార్మికులకు సమగ్ర చట్టం రూపొందించాలని కనీస వేతన చట్టాలు సక్రమంగా అమలు చేయాలని, శ్రమ దోపిడిని అరికట్టాలని రాష్ట్ర నూతన ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.రాష్ట్రంలో కాంట్రాక్టు వ్యవస్థను రద్దుచేసి




కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా అమలు చేయాలని ఆయన కోరారు. ఈ ప్రభుత్వము మీద కార్మికలోకం ఎన్నో ఆశలు పెట్టుకొని ఎన్నికలలో ఓట్లు వేసి గెలిపించారని గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర కార్మిక వర్గాన్ని తీవ్ర ఇబ్బందులు పాలు చేసిందని దానికి నిరసనగా కార్మికలోకం టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా ఓటు ఓడించారని పేర్కొ న్నారు. ఈ సమావేశానికి ఏఐటి యుసి జిల్లా అధ్య క్షులు నూనె రామస్వామి అధ్యక్షత వహించగా జిల్లా ఆఫీస్ బేరర్స్ ఎండి సయ్యద్, కెవిఎస్‌రెడ్డి,నూనె వెంకటేశ్వర్లు, దోటి వెంకన్న, పానేమ్ వెంకటరావు, దోనకొండ వెంకటేశ్వర్లు బరిగల వెంకటేష్, విశ్వనాధుల లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

## రఘువీర్ అతిధ్యాన్ని స్వీకరించిన సిఎం రేవంత్

**హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 13:**



మాజీ సీఎల్‌పీ నేత కుందూరు జానారెడ్డి తనయుడు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుందూరు రఘువీర్‌రెడ్డి అతిధ్యం మేరకు బుధవారం హైదరాబాద్‌లోని వారి నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొని విందు స్వీకరించారు. వారితో పాటు మంత్రి కొండా సురేఖ దంపతులు, నాగార్జున సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి, సీనియర్ నాయకులు షబ్బీర్ అలీ, తదితరులు కూడా విందులో పాల్గొన్నారు.

## న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని పోస్టల్ ఉద్యోగుల సమ్మె

**హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 13:**

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ పోస్టల్ ఉద్యోగులు హాలియాలో బుధవారం నిరవధిక సమ్మె నిర్వఇహించారు. ఈసంద ర్భంగా పలువురు పోస్టల్ ఉద్యోగులు మాట్లాడుతూ పోస్టల్ ఉద్యోగులకు ఎనిమిది గంటల పని దినాలు కేటాయించాలని, పెన్షన్ సంవత్సరాల సర్వీస్‌కు అదనపు ఇంక్రిమెంట్లు మంజూరు చేసి అర్థిక ఉన్నత కల్పించాలని కోరారు. కమలేస్ చంద్ర కమిటీ సిఫారసు చేసిన బంచింగ్‌ను అమలు పరచాలని డిమాండ్ చేశారు. ఎస్‌డీబీఎస్‌కు బీడీఎస్ కాంట్రి బ్యూషన్‌ను 10 శాతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇన్సెంటివ్ కమీషన్ పద్దాతిని రద్దు చేసి జీడీఎస్‌లో చేసే ప్రతి పనిని వర్క్‌లోడ్‌లోకి తీసు కోవాలని కోరారు. ఐపీపీబీ, అర్‌పీఎల్ఐ, పీఎల్ఐ, ఎన్‌అర్‌ఈజీఎస్ వంటి అన్ని రకాల సేవింగ్స్‌ను పనిభారంలోకి తీసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో టీవీ రమణరావు, కె.శ్రీనివాస్‌రెడ్డి, గార్లపాటి శ్రీనివాస్, ఎం. సబితా, జావిద్, రామేశ్వరీ, అన్వర్, అర్.సైదులు, బీపీఎంఎస్, ఏబీపీఎంఎస్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఎంజియు అథ్లెటిక్ పోటీలు

**నార్కట్‌పల్లి, డిసెంబర్ 13 ప్రభాతవార్త**

ఎంజియు వేదికగా జరుగుతున్న అథ్లెటిక్ పోటీలు బుదవారంతో ముగిశాయి.స్త్రీ పురుషులకు మొత్తం 32 అంశాలలో నిర్వహించిన క్రీడా పోటీలలో ఎంజియూ పరిధిలోని డిగ్రీ మరియు పిజీ కాలేజి విద్యార్థులు పాల్గొనగా పురుషుల విభాంగంలో ఓవరాల్ ఛాంపియన్‌గా ఎస్ ఎల్ ఎన్ ఎస్ భువనగిరి డిగ్రీ కళాశాల విద్యార్థులు, మహిళల విభాగంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ ఆర్ట్స్ మహిళా డిగ్రీ కళాశాల భువనగిరి విద్యార్థినులు విజేతలుగా నిలిచారు.గెలుపొందిన వారిని స్పోర్ట్స్ సెక్రటరి డా॥జి.ఉపేందర్ రెడ్డి అభినందిచి పథకాలను అందజేశారు. ప్రణాళికాబద్ధంగా విజయవంతంగా అన్ని క్రీడాంశాలను నిర్వహించిన స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ మరియు అధ్యాపకులను ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి మరియు రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవిలు అభినందించారు.కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీలు డా॥రమావత్ మురళి, డా॥శ్రీనివాస్ రెడ్డి, పాండు, వివిధ కళాశాలల పీడీలు, నిర్వాహక వాలంటీర్లుగా వ్యవహరించిన బిపిఈడి విద్యార్థినీ విద్యార్థులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నగర సంకీర్తన

**నార్కట్‌పల్లి, డిసెంబర్ 13 ప్రభాతవార్త**

నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో గల శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో 22వ మండల పూజా మహోత్సవంలో భాగంగా బుధవారం స్వామి వారి నగర సంకీర్తన గ్రామంలో ఘనంగా ఎంతో కనువిందుగా జరిగింది.ఆలయ చైర్మన్ బెల్లి వెంకటేశ్వర్లు గురుస్వామి ఆధ్వర్యంలో గ్రామంలోని పురవీధులలో మేళతాళాలతో స్వామి వారి నగర సంకీర్తనలో ఆయ్యప్ప మాటాధరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.గ్రామస్థులు అడు గడుగునా వారికి నీరాజాలు పడుతూ తమ భక్తిని చాటుకున్నారు. కార్యక్రమంలో దేవుని నర్సింహ్మ గురుస్వామి,మట్టిపల్లి యాదగిరి గురుస్వామి, తమిళ్ళ శ్రీను గురుస్వామి, గురుస్వామి, పర్రెపాటి గోపాల్ గురుస్వామి, జక్కలి సతీష్ గురుస్వామి, మేడబోయిన మల్లేష్ గురుస్వామి అయ్యప్ప సాములు, హనుమాన్ మాలాధరులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలు..!

**- భయాందోళనలో రైతులు**

**రఘునాథపల్లి, డిసెంబరు 13 ప్రభాతవార్త :**



రఘునాథపల్లి మండలకేంద్రంలోని ఎస్ఎస్ 15ట్రాన్స్‌ఫార్మర్‌పై గల ఎల్‌టీలైన్ తీగలు కిందకు వేలాడుతూ ప్రమాదకరంగా మారాయని రైతులు ఆరోపిస్తున్నారు. గ్రామానికిచెందిన కందుల అనిల్‌తోపాటు పలువురు రైతులు బుధవారం విలేకరులతో మాట్లా డుతూ తమ బావుల వద్ద విద్యుత్ తీగలు ఊయాలను తలపిస్తు ప్రమాదకరంగా ఉన్నా యని, విద్యుత్ అధికారులకు ఈవిషయమై తెలిపినా వారు పట్టించుకోవడం లేదని రైతులు తెలిపారు. రైతులు ఎలాంటి విద్యుత్ సమస్య లతో బాధపడవద్దని ప్రభుత్వాలు చెపుతుంటే అధికారులు మాత్రం పట్టించు కోకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ అధికారులకు ఎన్నిమార్లు చెప్పినా పట్టించు కోకపో వడంతో కుంటిసాకులు చెపుతు కాలయాపన చేస్తున్నారని అన్నారు. విద్యుత్ అధికారులకు ఈవిషయమై ఫిర్యాదు చేసి నెలలు గడుస్తున్నాయని, మరమ్మతులు చేయ్యకపోతే ట్రాక్టర్ల సహాయంతో పొలం దున్నే క్రమంలో ప్రమాదాలుజరిగే పరిస్థితి నెలకొని ఉందని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రమాదకరంగా మారిన విద్యుత్ తీగలను సరిచేసి రైతుల ప్రాణాలు కాపాడాలని వారు కోరారు. లేనిపక్షంలో రైతులు సబ్‌స్టేషన్‌ను ముట్టడిస్తామని ఈసందర్భంగా వారు హెచ్చరించారు.

## సదరం క్యాంపులు మండలాల్లో నిర్వహించాలి

**గూడూరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త**

దివ్యాంగుల సౌకర్యాన్ని ధృష్టిలో ఉంచుకొని సదరం క్యాంపులను మండలాలవారీగా నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని విహెచ్‌పిఎస్ మండల కార్యదర్శి రుద్ర తిరుపతి విజ్ఞప్తి చేసారు. దివ్యాంగురాలైన రజితకు సిఎం రేవంత్‌రెడ్డి తాను ప్రమాణస్వీకారం చేసిన వెంటనే ముందుగా ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగ నియామకపత్రాన్ని అందజేసి దివ్యాంగుల పట్ల ఆయనకున్న ప్రేమను చాటుకున్నారని కొనియాడారు. ఇదే ప్రేమతో దివ్యాంగులకు ఇబ్బంది కలగకుండా సదరం క్యాంపులను కేవలం జిల్లా కేంద్రాల్లోనే కాకుండా మండలాల్లో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసారు. అదేవిధంగా సదరం శ్లాట్ బుకింగ్ సమయాన్ని కూడా పెంచాలని కోరారు. నకిలీ ధృవపత్రాలతో దివ్యాంగుల కోటాలో ఆసరా పెన్షన్లు పొందుతున్న వారిని గుర్తించి వారికి పెన్షన్లు నిలిపి వేసి చట్ట ప్రకారం వారిపై చర్యలు తీసుకోవాలని తిరుపతి కోరారు.

## ఎమ్మెల్యేను కలిసిన మండల నాయకులు

**ఇనుగుర్తి,డిసెంబర్ 13, ప్రభాతవార్త**

ఇటీవల మహాబాద్ ఎమ్మెల్యేగా ఎన్నికైన డాక్టర్ మురళినాయక్‌ను మండలంలోని చిన్ననాగారం గ్రామపార్టీ నాయకులు బుధవారం మహాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాధ పూర్వకంగా కలుసుకుని శాలువాతో సన్మానించి పుష్పగుచ్చాన్ని అందచేసి,శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి బైరు అశోక్,మండల ప్రధాన కార్యదర్శి బైరు శ్రీనివాస్‌గౌడ్,గ్రామపార్టీ అధ్యక్షులు తమ్మడపల్లి సతీష్,నాయకులు బైరు వెంకటయ్య,బైరు యాదగిరి,గుండ్ల నర్సయ్య,బైరు వెంకటేశ్వర్లు,దాసరి ప్రకాష్,చెడుపాక యాకన్న,వెంకన్న,శేఖర్,బైరు వేణు,గుర్రం వెంకన్న,బత్తిని రాములు,చంద్రమౌళి,కుమార్‌రెడ్డి,బత్తిని యాదగిరి,చారీ, రణదీర్, ఉప్పలయ్య, రవి,రమేష్,యాకన్న,జెల్ల అశోక్,చెడుపాక గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి కొండా సురేఖ కు శుభాకాంక్షలు తెలిపిన సోల్తి కిరణ్



ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 13 ప్రభాతవార్త :
కాకతీయ యూనివర్శిటీ పార్ట్‌టైం లెక్చరర్ సోల్తి కిరణ్‌గౌడ్ బుధవారం నూతన అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈసందర్భంగా కిరణ్‌గౌడ్, మంత్రి సురేఖకు కాకతీయ యూనివర్శిటీలోని పలు సమస్యలను వివరించి పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. ఇందుకు గాను మంత్రి సానుకూలంగా స్పందించి తప్పకుండా యూనివర్శిటీలలోని సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని తెలియచేయడం జరిగిందన్నారు.

# కాగడా గుర్తుకు ఓటు వేసి బిఎంఎస్‌ను గెలిపించండి

**- బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య**



గోదావరిఖని, ప్రభాతవార్త.
సింగరేణి కార్మికుల హక్కుల కోసం, సంస్థ పరిరణకై, కార్మికుల సంక్షేమంకు నిరంతరం పాటు పడుతున్న బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్‌ను ఈ నెల 27న జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో కాగడా గుర్తుపై ఓటు వేసి గుర్తింపు సంఘంగా గెలిపించాలని యూనియన్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య కార్మికు లను కోరారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె సిఎస్‌పి 1 వద్ద బుధవారం జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. తమ సంఘంను గుర్తింపు సంఘాగ గెలిపిస్తే కార్మికుల ఆదాయ పన్ను రియంబర్స్ మెంట్ చేయిస్తామని, కార్మికుల సొంతింటి కల నెరవేరుస్తామని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి సింగరేణికి రావాల్సి న బకాయిలు ఇప్పిస్తామని, నూతన బొగ్గు గనులతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సింగరేణిలో కల్పిస్తామని, కాంట్రాక్టు కార్మికులకు హైప పవర్ వేతనాలు అమలు చేస్తామని, కార్మికుల మారు పేర్ల మార్పిడి సమస్యను పరిష్కరి స్తామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు మాదాసు రవీందర్, ఆకుల హరిణ్, సాయవేణి సతీష్, పల్లె రవీందర్, పెంచాల వెంకటస్వామి, తాట్ల లక్ష్మయ్య, యాదగిరి నరేష్, రాపోలు వజ్రవేణు, సంగాని సాంబయ్య, కృష్ణమూర్తి తదితరులున్నారు.

# బిరుదు నివాసంలో విజ్జన్న ఆత్మీయ సమ్మేళనం



సుల్తానాబాద్, ప్రభాతవార్త.
పెద్దపల్లి ఎమ్మెల్యేగా గెలుపొందిన టిపిసిసి ఉపాధ్యక్షుడు చింతకుంట విజయ రమణా రావు బుధవారం సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు, మాజీ సర్పంచ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సర్పంచ్‌ల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్టు కందుకూరి ప్రకాష్ నివాసాల్లో ఎమ్మెల్యే విజన్న ముఖ్య అతిథిగా హాజరై పాల్గొనగా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, విజ్జన్న అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజ్జన్నను ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ నా గెలుపునకు కృషి చేసిన ప్రతీ నాయకుడు, కార్యకర్తకు అండగా ఉంటానని, నియోజక వర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, ఏ సమయంలోనైనా తనకు నేరుగా ఫోన్ చేసి తమ సమస్యలను చెప్పుకోవచ్చని, ఆ విధంగా తాను కూడా ప్రజలకు సేవలు అందిస్తానని ఎమ్మెల్యే విజ్జన్న నియోజక వర్గ ప్రజలకు సూచించారు. పట్టణంలో ఎమ్మెల్యే విజ్జన్నను కలిసేందుకు పట్టణానికి చెందిన ముఖ్య నాయకులు, వ్యాపారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు, వివిధ డిపార్ట్‌మెంట్‌లకు చెందిన అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని విజ్జన్నను ఘనంగా సన్మానించారు.

# మానస ఎక్సైన్స్‌లో సైన్స్ ఫెయిర్ మేనియా





జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :
జిల్లా కేంద్రంలోని మానస ఎక్షైన్స్‌లో బుధవారం రోజున 6,7,8వ తరగ తులకు చెందిన విద్యా ర్థులచే దాదాపు 505 రకాల ఎగ్జిబి ట్స్‌చే ఘనంగా సైన్స్ ఫ్యూజన్ ఫిస్టా డిసెంబర్ 2023 పేరుతో నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి జి. గాయత్రి, ఎన్‌సిఎస్ఈ అకాడమిక్ కో ఆర్డినేటర్ ఎం. రాజశేఖర్ పాల్గొని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఇలాంటి ప్రదర్శనలు నిర్వహించడం వలన విద్యార్థులలో దాగివున్న అంతర్గత సృజనాత్మకతను, హేతుబద్ధ ఆలోచనలను వెలికి తీయడానికి ఎంతగానో ఉపయోగపడుతాయని అలాగే దైనందిన జీవితంలో విజ్ఞాన శాస్త్రంకు గల ప్రాముఖ్యతను తెలుసుకుంటారు అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులచే సూక్ష్మనీటి పారుదల, మానవ పరిణామం, ఆయుర్వేద ప్రాముఖ్యత, సూర్య చంద్ర గ్రహణాలు అపోహలు, నిజాలు, కాలాలు వాటి ప్రాముఖ్యత, పాస్కల్స్ సూత్రం దాని అనువ ర్తనాలు, న్యూటన్ సూత్రం యొక్క ఉపయోగాలు మొదలగు వాటిపై తయారు చేయబడి ప్రదర్శించిన కృత్యాలు అతిథులను ఎంతగానో ఆకర్షిం చాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రజితరావు, డైరెక్టర్లు శ్రీధర్ రావు, హరిచరణ్‌రావు, మౌనికరావు, సుమన్‌రావు, ఉపాద్యాయుని ఉపాధ్యా యులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొనడం అలాగే తల్లిదండ్రులచే ఓటింగ్ నిర్వహించి ఉత్తమ ఎగ్జిబిట్స్‌ని ఎంపిక చేసి బహుమతులను ప్రధానం చేయడం జరిగింది.

## నేరాలు-దారుణాలు

# గుండెపోటుతో మహిళ మృతి

నర్సింహులపేట, డిసెంబర్ 13, ప్రభాతవార్త



గుండెపోటుతో మహిళ మృతిచెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. స్దాని కులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన నక్క ఉపేంద్ర(36) గత కొంత కాలంగా బ్రతుకు దెరువుకోసం హైద్రాబాద్‌లో కూలీ పనిచేసుకుంటూ నివసిస్తుంది. మంగళ వారం రాత్రి ఆకస్మీకంగా గుండెనొప్పి రావడంతో అక్కడిక్కడే మృతి చెందటంతో స్వస్దలం నర్సింహులపేటకు తీసుకొచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. మృతు రాలుకు కుమారుడు ఉన్నారు. ఇటీవలి కాలంలో ఉపేంద్ర భర్త కూడ మృతి చెందటంతో భందువులు, స్దానికులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# ఆటో ఢీకొని ఒకరికి గాయాలు

ఐనవోలు, డిసెంబర్13, ప్రభాతవార్త
గుర్తు తెలియని ఆటో ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో ఒకరికి గాయాలైనట్లు ఐనవోలు ఎస్సై వంగాల నవీన్‌కుమార్ బుధవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలప్రకారం కక్కిరాలపల్లి గ్రామానికి చెందిన కంజర్ల కుమారస్వామి తన ద్విచక్ర వాహనంపై స్వగ్రామం నుండి పంతిని వైపు వెళ్తున్న క్రమంలో మెగా సాల్వెంట్ ఆయిల్ కంపెనీ సమీపంలో ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొట్టడంతో ద్విచక్ర వాహన దారుడి కాలికి గాయలైనట్లు తెలిపారు. క్షతగాత్రుడు కుమారస్వామి కుమారుడు నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# లింగాపూర్ గ్రామ ఇంచార్జ్ సర్పంచ్‌గా హారిక



పెగడపల్లి - ప్రభాతవార్త :
లింగాపూర్ గ్రామ ఇంచార్జ్ సర్పంచ్‌గా ఉప్పు హారిక నియమితులయ్యారు. ఇంతవరకు సర్పంచ్‌గా ఉన్న ఈరెల్లి శంకర్ గత నెల 15న గుండెపోటుతో మృతి చెందాడు. ఉప సర్పంచ్‌గా ఉన్న హారికను లింగాపూర్ ఇంచార్జ్ సర్పంచ్‌గా జిల్లా పంచాయతీ అధికారులు నియమించారు. బుధవారం పంచాయతీ పాలకవర్గ, అధికారుల సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా సర్పంచ్‌గా నియమింపబడిన హారికను ఎంపిటీసీ సభ్యులు పూసాల శోభ తిరుపతి, ఎంపివో మహేంధర్, పాలకవర్గ సభ్యులు సన్మానించారు.


# 40 క్వింటాళ్ళ రేషన్ బియ్యం పట్టివేత

వీణవంక, ప్రభాత వార్త:
వీణవంక మండల కేంద్రంలోని బుడిజంగాల కాలనీలో బుధవారం తెల్లవారుజామున ఊబిది నరేష్, కడమంచి యాదగిరి, కడమంచి అశోక్, కడమంచి అనిల్ ఇండ్లలో పోలీస్, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా నిర్వహించిన దాడిలో 40 క్వింటాళ్ళ రేషన్ బియ్యం పట్టుకున్నారు. పట్టుకున్న బియ్యాన్ని తహాశీల్ధార్ తిరుమల రావు ఆదేశానుసారం స్ధానిక రేషన్ డీలర్ కు అప్పగించారు. దీనిపై పౌరసరఫరాల ఉప తహాశీల్ధార్ తిరుమల రావు సమాచారం అందించగా ఆయన ఆదేశానుసారం పౌరసర ఫరాల శాఖ రెవెన్యూ పరిశీలకుడు వినోద్ పంచనామా నిర్వహిస్తుండగా సమాచారం అందుకున్న పౌరసరాఫరాల జిల్లా టాస్క్ ఫోర్స్, ఎన్‌ఫోర్స్ మెంట్ ఓఎస్డీ ఎ ఈ కార్యక్రమంలో తహాశీల్ధార్ తిరుమల రావు, డిప్యూటి తహాశీల్ధార్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ పాల్గొన్నారు.

# పైపులో చెత్త పేరుకుపోవడంతో నిలిచిన మురికి నీరు

**-ఇబ్బందులు పడుతున్న పరిసర ప్రాంత ప్రజలు**

ధర్మపురి, ప్రభాతవార్త :



ధర్మపురి మండలకేంద్రంలోని చింతామణి చెరువు చుట్టూ గతంలో మురికి కాలువ నిర్మించగా, వాకింగ్ ట్రాక్‌కింద ఏర్పాటు చేసిన అండర్ గ్రౌండ్ పైపులో చెత్త పేరుకుపోవడంతో మురికి నీరు అంతా కాలువలవలోనే నిలిచిపోయింది. దాంతో పరిసర ప్రాంత ప్రజలు మురుగు వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. చింతామణి చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయగా, లైబ్రరీ వెనుక వైపున ఉన్న స్థలంలో ట్రాక్ కింది నుండి మురికి కాలువను కలుపుతూ పైప్ లైన్ ఏర్పాటు చేశారు. కాగా కొన్ని నెలల నుండి మురికి కాలువ ద్వారా వచ్చే చెత్తా చెదారం పైప్‌లో పేరుకుపోవడంతో పైప్‌లైన్ మూసుకుపోయి మురికి నీరు కాలువలవలోనే నిలిచిపోయింది. కొన్ని నెలల నుండి మురికి కాలువలో చెత్త నిలిచిపోవడంతో వర్షాలు కురిసిన సమయంలో మురికి కాలువ నిండిపోయి, మురుగునీరు ఎస్టీ వసతి గృహం వైపు వరకు వచ్చాయి. మురికి కాల్వలో ఉన్న చెత్తను వాకింగ్ ట్రాక్ పక్కనే పడేయడంతో సాయంత్రం వేళలో స్థానికులు చింతామణి చెరువు చుట్టూ వాకింగ్ చేస్తుండగా, చెత్త నుండి వచ్చే దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. అలాగే ప్రతిరోజు విద్యార్థులు లైబ్రరీకి వెళ్తుండగా మురికి కాలువ నుండి వచ్చే దుర్వాసనతో అసౌకర్యానికి గురవుతున్నారు. దోమల తీవ్రత సైతం ఎక్కువగా ఉండడంతో జ్వరాల బారిన పడాల్సి వస్తుందని ట్రాక్‌పై వాకింగ్ చేసే వారు ఆందోళన చెందుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, స్పందించి పైపులో పేరుకుపోయిన చెత్తను తొలగించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

# సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం




కొడిమ్యాల, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటైన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆర్టీసి ఆర్డినరీ, ఎక్స్ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించడం పట్ల కొడిమ్యాల మండలంలోని వివిధ గ్రామాల మహిళా సంఘాల ఉద్యోగులు, సభ్యులు బుధవారం స్థానిక సెర్ప్ కార్యాలయ ఆవరణలో సిఎం రేవంత్‌రెడ్డికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహిళలకు ఆర్టీసి బస్సు నందు ఆర్డినరీ, ఎక్స్ప్రెస్‌లలో ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం పట్ల తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఉచిత బస్సు సౌకర్యం వలన డబ్బులు ఆదా అవుతాయని ఆర్టీసి బస్సులో ప్రయాణించడం ద్వారా భద్రత ఉంటుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మహిళా సంఘాల ఉద్యోగులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ విజయభారతి, సెర్ప్ సిసిలు పద్మ, స్వరూప, అకౌంటెంట్ సుకన్య ఆపరేటర్ మాధవి, మండల సమాఖ్య అధ్యక్షురాలు గౌతమి, మండలంలోని వివోఏలు పాల్గొన్నారు.

# మున్సిపల్ అధికారులపై ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యం

**జగిత్యాల కలెక్టర్‌కు 35వ వార్డు కౌన్సిలర్ అనుమల జయశ్రీ ఫిర్యాదు**

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



జగిత్యాల మున్సిపాలిటీలో అధికారుల పని తీరును గురించి కలెక్టర్‌కు ఎన్నిమార్లు ఫిర్యాదు చేసిన మార్పు రావడం లేదని జగిత్యాల మున్సిపల్ 35వ వార్డు కౌన్సిలర్ అనుమల జయశ్రీ పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా తీసుకొని ప్రజల వద్దకు పాలన అనే ఉద్దేశ్యంతో 33 జిల్లాలను ఏర్పాటు చేసే మున్సిపల్‌కు సంబంధించిన సమస్యలు తొందరగా పరిష్కారం చేయాలని చట్టాన్ని సవరించి జిల్లా కలెక్టర్లకు పూర్తి బాధ్యతలను ఇస్తూ స్థానిక సంస్థలకు ప్రత్యేకంగా అదనపు కలెక్టర్‌లకు ఇవ్వడం జరిగింది. కాని ఒక మున్సిపల్ కౌన్సిలర్ మున్సిపల్‌లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై అనునిత్యం ధరఖాస్తులు ఇస్తున్న ఒక్క దానికి సమాచారం ఇవ్వలేదని, అధికారులపైన ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. సిసి కెమెరాలు కనెక్షన్ సరిగ్గా లేవని, సానిటేషన్, టౌన్ ప్లానింగ్, తదితర వాటిలో అవినీతి జరుగుతుందని, సానిటేషన్ విభాగంలో మళ్ల తిరిగి డీజిల్‌లో అక్రమాలు, సానిటేషన్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది జీతాలలో అక్రమాలు జరుగుతున్నాయని, దీనిపైన కూడ పూర్తిస్థాయి విచారణ జరిపితే వాస్తవాలు బయటకు వస్తాయన్నారు. ప్రజలు చెల్లించే పన్నులతో నడుస్తున్న మున్సిపాలిటీ ప్రజల సమస్యలపైన స్పందించక వారి మౌలిక వసతుల కల్పనలో ఫెయిల్ అయినా కమీషనర్, ఆఫీస్‌కు రాకుండా ఇంటి వద్ద ఉండి జీతాలు తీసుకుంటున్న అధికారులు వీరందరిపై పూర్తిస్థాయి విచారణ జరిపి వెనువెంటనే వీరందరినీ తప్పుచేసిన అధికారులను సిడిఎంఎకు సరెండర్ చేసి కొత్త అధికారులను నియామకం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జగిత్యాల పట్టణ ప్రజలు అందరు కోరుకుంటున్నారన్నారు. జనవరి 2020 నుండి మొన్నటి వరకు మీకు ఇచ్చిన ధరఖాస్తుల పైన నాకు సమాచారాన్ని, తీసుకున్న చర్యలపైన లిఖిత పూర్వకంగా సమాచారాన్ని ఇవ్వగలరని కలెక్టర్‌కు ఇచ్చిన వినతిలో పేర్కొన్నారు.

# వైభవంగా ప్రారంభమైన శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవాలు



కొడిమ్యాల, ప్రభాతవార్త :

కొడిమ్యాల మండల కేంద్రంలో నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకున్న శ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామి ఆలయ పునఃప్రతిష్టాపన మహోత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభించడం జరిగింది. విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనవిధి, ఋత్విగ్వరణం, దీక్షస్వీకారం, మహాదీప స్థాపన, మృత్సంగ్రహణం, అంకురారోపణం, అగ్నిమధనం, అగ్నిప్రతిష్ట, అగ్నిముఖం, క్షేత్రపాలకమంట పారాధన, మూర్తి కుంభ స్థాపన అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జగన్నాథం విష్ణు వర్ధనాచార్యుల బృందం, ఆలయ అర్చకులు నాగరాజు, రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు, మహిళలు, నిర్మాణ కమిటీ, సభ్యులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కూచిపూడి నాట్య కళా రంగంలో విశిష్ట నాట్య కళారత్న జాతీయ పురస్కారం అందుకున్న బొమ్మకంటి అంజన

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :

తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, ఒరిస్సా, కర్ణాటక రాష్ట్రాలకు సంబంధించిన జాతీయ పురస్కారాలు విజయవాడలోని బాలోత్సవ్ భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట్ గ్రామానికి చెందిన బొమ్మకంటి అంజన కూచిపూడి నాట్యకళ రంగంలో విశిష్ట నాట్యకళా రత్న జాతీయ గౌరవ పురస్కారం అందుకుంది. ఈ కార్యక్రమంలో తమ్మనపల్లి పూర్ణచంద్రచార్యులు రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ శాఖ తెలుగు సాహితీ వేదిక పాలోజు రాజకుమార్ చైర్మన్ తెలుగు వెలుగు సాహితీ వేదిక కటకం రాజేంద్రప్రసాద్, న్యాయ సలహాదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొమ్మకంటి అంజనకు కళారత్న జాతీయ పురస్కారం రావడం పట్ల పలువురు ప్రముఖులు, గ్రామ ప్రజలు, కళాకారులు అభినందనలు తెలిపారు.




# ప్రచురణ ధృవీకరణ పత్రం అందుకున్న అట్ల శ్రీనివాస్‌రెడ్డి

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :




CAREER POINT
ISSN No.: 2583-1895 (Online)
Career Point International Journal o
A Multidisciplinary Peer-Reviewed Refere
Published by
Career Point University, Kota
Certificate of Publi
Atla Srinivas Red
"The Role of Movie in Reflection of Mirr
published in Career Point International Journal of
ly- September 2023 Vol. 3, Issue 2.

జర్నల్ ప్రచురణల అంతర్జాతీయ ప్రమాణం గల ఇంటర్నేషనల్ స్టాండర్డ్ సీరియల్ సంఖ్య 2583-1895 ఉన్న కెరీర్ పాయింట్ ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ రీసెర్చ్ జూలై-సెప్టెంబర్ 2023 సంపుటి 3 సంచిక 2లో అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. భూపతి రజనీదేవి పర్యవేక్షణలో జిల్లాకు చెందిన అట్ల శ్రీనివాస్‌రెడ్డి పరిశోధన పత్రం ద రోల్ ఆఫ్ మూవీ ఇన్ రిఫ్లెక్షన్ ఆఫ్ మిర్రర్ ఆఫ్ పాలిటిక్స్ ప్రచురించబడిందని కెరీర్ పాయింట్ యూనివర్సిటీ ఛాన్సలర్ ప్రమోద్ మహేశ్వరి, ఎడిటర్ ఇన్ ఛీఫ్ డా. ఆబిద్ హుస్సేన్, ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ డా. అమిత్‌శర్మ, ప్రచురణ ధృవీకరణ పత్రంను అట్ల శ్రీనివాస్‌రెడ్డికి అందజేశారు. పరిశోధన రంగంలో తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న వివిధ దేశాలకు చెందిన పరిశోధకులు సమర్పించిన పలు అంశాలను ఈ అంతర్జాతీయ జర్నల్ ప్రచురించింది. ఈ సందర్భంగా అట్ల శ్రీనివాస్‌రెడ్డిని పలువురు రిసెర్చ్ స్కాలర్‌లు అభినందించారు. ఈ పరిశోధన పత్రం లింక్ యందు కెరీర్ పాయింట్ ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ రిసెర్చ్ అందుబాటు ఉంచినట్లు అట్ల శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

# ఏఐటియుసిలో చేరిన టిబిజికెఎస్ ముఖ్య నేత

గోదావరిఖని, ప్రభాతవార్త.

టిబిజికెఎస్ ముఖ్య నాయ కునిగా కొనసాగిన ఎడవెల్లి రాజిరెడ్డి ఎఐటి యుసిలో చేరారు. ఎంఎ సిపిలో టిబిజి కెఎస్‌కు ఇన్‌ఛార్జి ఫిట్ సెక్రటరీగా వ్యవహ రించిన రాజిరెడ్డి అనం తరం ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్‌లో గుర్తింపు కార్మిక సంఘం టిబిజికెఎస్‌కు అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీగా కొనసాగుతున్నాడు. బుధవారం నాడు తన 40 మంది అనుచరులతో ఎఐటియుసి అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య సమక్షంలో ఆయన ఎఐటి యుసిలో చేరారు. ఈ కార్య క్రమంలో నాయ కులు మడ్డి ఎల్లయ్య, ఆరెల్లి పోశం, మాదన మహేష్ తదితరులున్నారు.



# దర్గాను సందర్శించిన ఎమ్మెల్యేలు



**పరకాల, డిసెంబర్13, ప్రభాతవార్త:** పరకాల, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కే ఆర్ నాగరాజులు బుధవారం దామెర ఒగ్లాపూర్ గ్రామంలోని సైలాని బాబా దర్గాను సందర్శించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యేలు దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ప్రార్ధనలో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యేలకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీకగా, మహిమాన్విత సూఫీగా వెలుగొందుతున్న సైలానీ బాబా దర్గాను సందర్శించడం అదృష్టంగా, పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని అన్నారు. ఆ దర్గా ఖ్యాతి, మహిమలు, రాష్ట్ర వ్యాప్తంగా పరిమళిస్తున్నాయంటే కులమత తేడాలు లేకుండా ప్రజలంతా ఐక్యంగా భాగస్వామ్యం కావడమే ప్రధాన కారణమని చెప్పారు. తమ సొంత జిల్లాలో ఇలాంటి మహత్తరమైన, మహిమాన్వితమైన దర్గా ఉండడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. అంతకు మించి సైలాని బాబా దర్గాను అత్యంత భక్తిశ్రద్దలతో ఆదరిస్తున్న నియోజకవర్గ ప్రజలు ఎంతో అదృష్టవంతులన్నారు. ఆ భగవంతుడి ఆశీస్సులతో అర్హులైన అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాల ఫలాలు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతి నిదులు, కాంగ్రేస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కృత్రిమ మేధానేపథ్యంలో మానవీయ విలువలు ఆవశ్యం

**-విశ్రాంత ఎన్ఐటీ ఆచార్య వై.ఎన్.రెడ్డి**

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 13 ప్రభాతవార్త :** కృత్రిమ మేధానేపథ్యంలో మానవీయ విలువలు ఆవశ్యం అని విశ్రాంత ఎన్ఐటీ ఆచార్యులు ఆచార్య వై.ఎన్.రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ గణితశాస్త్ర విభాగంలో ఎంఎస్సీ మొదటి సంవత్సరం విద్యార్థులకు విభాగ అధిపతి ఆచార్య పి.మల్లారెడ్డి అధ్యక్షతన విభాగ సెమినార్ హాల్‌లో నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ విస్తృతి నేపథ్యంలో ఇతర శాస్త్ర ప్రాముఖ్యత తగ్గదన్నారు. గణితశాస్త్ర విద్యార్థులకు విస్తృత అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఈనాడు ప్రపంచం మొత్తం భారతదేశం వైపే చూస్తుందని, యువజనాభా ఎక్కువ ఉన్న దేశంగా ముందు ఉన్న దేశంలో యువత నైపుణ్యాలు పెంచుకోవాలని అన్నారు. డోమైన్ నైపుణానయలతోపాటు 21వ శాతాబ్ధపు నైపుణ్యాలు ముఖ్యం అన్నారు. గౌరవ అతిథిగా హాజరైన కిట్స్ కళాశాల విశ్రాంత ఆచార్యులు ఆచార్య ఎ.శ్రీహరిరావు మాట్లాడుతూ నూతన ఒరవడులు కలిగి ఉండాలని అన్నారు. కేవలం తరగతి గదికి పరిమితం కావద్దన్నారు. నూతన పోకడలను అవపసన చేసుకోవాలని తెలిపారు. విభాగ సహ ఆచార్యులు డాక్టర్ ఎల్‌పి రాజ్‌కుమార్ ఛాయిస్ బేస్ వల్లాల స్కిల్స్, వాటి ఆవశ్యకత, ప్రాంగణ నియామకాల కోసం ఇప్పటి నుంచే సిద్ధం చేసుకోవాలసిన నైపుణ్యాలు వివరించారు. లైఫ్, లివింగ్ స్కిల్స్ పై పవం ˋపాయింట్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో విభాగ ఆచార్యులు డాక్టర్ తిరుమలదేవి, డాక్టర్ బీఎస్ఎల్ సౌజన్య, డాక్టర్ భారవి శర్మ, డాక్టర్ సోమయ్య, ఒప్పంద అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# గ్రామడాక్ సేవక్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలి



**దుగ్గొండి, డిసెంబరు 13 ప్రభాతవార్త :** గ్రామీణ డాక్ సేవక్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలని మండలకేంద్రం తొగర్రాయి పోస్టాఫీసు ముందు జీడీఎస్ ఉద్యోగులు నిరవధిక సమ్మె బుధవారం నాటికి రెండవ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ తపాల ఉద్యోగులకు సివిల్ సర్వంట్ హోదా కల్పించాలని, ఇంక్రిమెంట్లను మంజూరు చేయాలన్నారు. తపాలా ఉద్యోగికి రూ.5లక్షల ఇన్సూరెన్స్ కల్పించాలన్నారు. కుటుంబ సభ్యులకు వైద్యసదుపాయం కల్పించి ఆదుకోవాలన్నారు. కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సు చేసిన బంచింగ్ అమలుచేయాలని, జీడీఎస్ కాంట్రిబ్యూషన్ పదిశాతం డిపార్ట్‌మెంట్ పదిశాతం కాంట్రిబ్యూషన్ ఇవ్వాలని, పెన్షన్ ఇవ్వాలని, రెగ్యులర్‌లు సెలవు పెట్టినప్పుడు వర్క్‌లోడ్‌తో సంబంధం లేకుండా సబ్‌స్టిట్యూట్ అనుమతించాలని, తపాలా ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ సమ్మెలో తడక యాదగిరి, వంగ కుమారస్వామి, ఎండి.కమ్రుద్దీన్, బాలభక్తుల శ్రవణ్‌కుమార్, పాసుల మహేష్, కావ్య అరవింద్, స్వామి ప్రభాస్, మల్లయ్య అన్వర్, నరేష్, శివకోటి, బాలకృష్ణ, వెంకటరమణ, రమ, నజిమ అపూర్వ తదితరులు పాల్గొన్నారు.

## అంకితభావంతో పనిచేసిన వారిని మర్చిపోరు



**దుగ్గొండి, డిసెంబరు 13 ప్రభాతవార్త :** అంకిత భావంతోపనిచేసిన వారిని ప్రజలు ఎప్పుడూ మర్చిపోరని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎలగొండ రామస్వామి అన్నారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడు ప్రవీన్ కుమార్, రావుల దేవేందర్, కిష్టయ్య, వెంకన్నలను బుధవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అనునిత్యం సేవలు అందించిన వారిని ఎప్పుడూ మర్చి పోరన్నారు. ఈ కార్యక్రమంలో అజీజ్, శ్రీనివాస్, జనార్దన్, పాఠశాల చైర్మన్ రవి, మధు తదితరులు పాల్గొన్నారు.

# హన్మకొండ వార్త



## పశుగ్రాసానికి తీవ్ర కొరత

### పశువులను అమ్ముకోవలసిన పరిస్థితి వస్తుందని రైతుల ఆవేదన

### వరికోత యంత్రాల వినియోగం వల్లే ఈ దుస్తితి

**పరకాల, డిసెంబర్13, ప్రభాతవార్త:** పశుగ్రాసానికి తీవ్ర కొరత ఏర్పడనుందని రైతులు ఆందోళ చెందుతున్నారు. యంత్రాలను ఉపయోగించి వరికోతలు కోయడం వల్ల ఈ దుస్తితి ఏర్పడిందని వారు వాపోతున్నారు. ఉన్న గడ్డిని సైతం ఇతర ప్రాంతాలకు తరలించుకుపోవడంతో రాబోయే రోజుల్లో ఎండు గడ్డి కొరత ఏర్పడి పశవులను అమ్ముకొనే పరిస్థితి ఏర్పడుతుదని రైతులు అంటున్నారు. గత సంవత్సరం ఖరీఫ్ సీజన్‌లో వరి పంటలు ప్రకృతి వైపరిత్యాల వల్ల పంటలు పాడై గడ్డి కుళ్లిపోయింది. రైతులు నామమాత్రంగానే గడ్డి నిల్వలను ఏర్పాటు చేసుకున్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో కూలీల కొరత ఏర్పడడంతో రైతులు వరి కోత యంత్రాలనే ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. యంత్రాలలో కోత కోయడం వల్ల గడ్డి ముక్కలై వరి చేలలోనే ఉండిపోతుంది. దాదాపు 50 శాతం కోతలు ఈ విదంగా చేపట్టడం వల్ల ఎండు గడ్డికి తీవ్ర కొరత ఏర్పడుతుంది. ఈ సీజన్‌లో వచ్చిన గడ్డిఇన ఎండబెట్టి నిల్లలు పెట్టుకొని పశవులను గ్రాసంగా ఉపయోగిస్తారు.

**ట్రాక్టర్ ఎండు గడ్డి రూ.10 వేలు**

నియోజక వర్గంలో సుమారు 15 వేల గేదెలు, 12 వేల వరకు ఆవులు, ఎద్దులు ఉన్నాయి. వీటికి ఆయా సీజన్‌లో ఎండు గడ్డిని గ్రాసంగా ఉపయోగిస్తారు. ప్రస్తుతం పశుగ్రాసానికి కొరత ఏర్పడటంతో ట్రాక్టర్ ఎండు గడ్డిని రూ.10 వేలు వెచ్చించి కొనుగోలు చేయవలసి వస్తుందని రైతులు అంటున్నారు. గడ్డి ఎగుమతి, దిగుమతులు మరో వెయ్యి రూపాయలు ఖర్చు చేయవలసి వస్తోందంటున్నారు.

**ఎండు గడ్డికి మంచి డిమాండ్**

ఇప్పటికే పశువుల ధరలు చుక్కలంటడంతో వాటిని కొనుగోలు చేయడానికి రైతులు ముందుకు రావడం లేదు. దీంతో చాలా మంది పాల కేంద్రాలలో ప్యాకెట్ పాలకే పరిమితమవుతున్నారు. ఇపుడు ఎండు గడ్డికి మంచి డిమాండన ఏర్పడడంతో రైతులు పశువులను మేపేందుకు వెనకడగు వేస్తున్నారు.

**గడ్డి మోపు రూ.100**

గతంలో పెద్ద రైతులు ఎండు గడ్డిని ఉచితంగా ఇచ్చే వారిని ఇపుడు మోపు రూ.100 కు కొనుగోలు చేయవలసి వస్తోందని చిన్నకారు రైతులు అంటున్నారు. పచ్చగడ్డి కంటే ఎండు గడ్డి కోసం రైతులు ఇబ్బందులు పడవలసి వస్తోంది.

**సుమారు 36 వేల ఎకరాలలో వరి సాగు**

నియోజకవర్గంలో సుమారు 35 వేల ఎకరాలలో వరి సాగు చేస్తున్నారు. ఖరీఫ్ సీజన్‌లో ప్రకృతి వైపరిత్యాలు వరి కుళ్లిపోయి గడ్డి దిగుబడి కోల్పోతుంటే కూలీల కొరత వల్ల యంత్రాలలో వరి కోతలు చేపట్టడం వల్ల ఈ పరిస్తితి ఏర్పడుతుందని రైతులు వాపోతున్నారు.

## ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎస్ఎఫ్ఐ నాయకులు



**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 13 ప్రభాతవార్త :** వరంగల్ పశ్చిమ కాంగ్రెస్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌కు ఎస్ఎఫ్ఐ నాయకులు శుభా కాంక్షలు తెలిపారు. ఈసంద ˊర్భం గా బుధవారం కాకతీయ యూని వర్శిటీకి చెందిన విద్యార్థి ఎస్ ఎఫ్ఐ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ వరం గల్ పశ్చిమ కాంగ్రెస్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందచేసి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈసందర్భంగా శ్రీకాంత్‌తోపాటు పృధ్వి, శరత్, భరద్వాజ్, సందీప్, సుమన్ తరలి శుభాకాంక్షలు తెలియచేసినట్లు వారు తెలిపారు.

# అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

### సర్వసభ్య సమావేశంలో ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్





పెగడపల్లి - ప్రభాతవార్త :

అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ గోలి శోభ సురేందర్ రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ సర్వసభ్య సమావేశానికి అధికారులు ఆయా శాఖల వివరాలను పూర్తి సమాచారంతో రావాలని కోరారు. అధికారులు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పని చేయాలని, మీము ప్రజాప్రతినిధులగా వ్యవహరించామని మీకు సేవకులుగా పని చేస్తామన్నారు. అధికారులు జవాబుధారిగా పని చేయాలని కోరారు. నియోజవర్గంలోని ఏడు మండలాలలో ఉన్న 129 గ్రామాలకు ప్రభుత్వం ద్వారా ప్రత్యేక నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తామన్నారు. పార్టీలకతీతంగా నిధుల మంజూరుకు కృషి చేస్తానని, ప్రతి గ్రామానికి త్రాగు నీరు అందేలా అధికారులు ప్రణాళికలతో రావాలన్నారు. సమావేశంలో సభ్యులు మాట్లాడుతూ వ్యవసాయ శాఖకు పక్క భవనం లేదని మంజూరు చేయాలని, బిబిరాజ్‌పల్లె నుండి పెగడపల్లి వరకు డబుల్ రోడ్డు వేయాలని బతికపల్లి సర్పంచ్ తాటిపర్తి శోభరాణి కోరారు. మండలానికి 108 అంబులెన్స్ ఏర్పాటు చేయాలని ఎల్లాపూర్ ఎంపిటిసీ సభ్యులు కొత్తపెల్లి రవీందర్ కోరారు. గ్రామాలకు వచ్చే ఎన్ఎంలు దగ్గర షుగర్ పరీక్ష కిట్‌లు లేవని ల్యాగలమర్రి ఎంపిటీసీ సభ్యులు మందపెల్లి అంజయ్య సభ దృష్టికి తీసుకవచ్చారు. మిషన్ భగీరథ నీళ్ల రావటం లేదని ఆయా గ్రామాల సర్పంచ్‌లు సభ దృష్టికి తీసుకవచ్చారు. ఈ సమావేశంలో ఎంపీపీ గోలి శోభ సురేందర్ రెడ్డి, జడ్పీటీసీ కాసుగంటి రాజేందర్ రావు, వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, నంచర్ల సింగల్‌విండొ అధ్యక్షులు మంత్రి వేణుగోపాల్, అధికారులు తహసీల్దార్ పారుఖ్, ఎంపిడివో పుల్లయ్య, ఎంపివో మహేంధర్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# క్రైస్తవ అభ్యర్థుల నుండి దరఖాస్తుల ఆహ్వానం

### జిల్లా మైనార్టీల సంక్షేమ అధికారి ఎన్.జెశ్రన్ కుమార్



ములుగు, డిసెంబర్ 13, ప్రభాతవార్త :

వివిధ రంగాలలో విశేష సేవలు అందిస్తున్న క్రైస్తవ అభ్యర్థులు సంస్థల నుండి దరఖాస్తుల ఆహ్వానం కోరుతునా న్నమని జిల్లా మైనార్టీల సంక్షేమ అధికారి ఎన్. జెశ్రన్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే నిర్వహించబడు క్రిస్మస్ వేడుకల కార్యక్రమంలో ఎంపిక చేయబడిన అర్హులైన క్రైస్తవ అభ్యర్థులను సత్కారం చేస్తామని తెలిపారు. సామాజిక సేవా రంగం, విశిష్టమైన వైద్య సేవలు, విద్యాబోధన, సాహిత్యం, కళలు, క్రీడా రంగాలలో 10 సంవత్సరముల పై బడి విశేషమైన సేవలు అందించిన క్రైస్తవులు విద్య, సామాజిక సేవా రంగాలలో 30 సంవత్సరాలు దిగువ సేవ చేస్తూ ఉన్నటువంటి క్రైస్తవ సంస్థలు సత్కారంకు అర్హులని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకునే వారు తమ నామినేషన్ నిర్ణీత నమూనాలో పంపుటకు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారికి తమ దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే జిల్లా మైనార్టీల సంక్షేమ అధికారి కారా ్యలయం రూం. నెం. 6 సంక్షేమ భవన్ ములుగు ఫోన్ నెంబర్ 9989661146 కు సంప్రదించాలని ఆయన కోరారు.

## 1400కన్న ఎక్కువ ఓటర్లు ఉంటే.. ఆదనపు పోలింగ్ కేంద్రం ఏర్పాటు.. తహసిల్దార్

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ఓటర్లు సజావుగా.. సకాలంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఒక పోలింగ్ కేంద్రంలో 1400కన్న ఎక్కువ ఓటర్లు ఉన్న పక్షంలో అన్ని రాజకీయ పార్టీల నేతలతో సమాలోచనలు చేసి, ఎన్నికల కమీషన్ నిబంధనలకు లోబడి కొత్త పోలింగ్ బూత్‌ను ఏర్పాటు చేయడానికి చర్యలు గైకొనడం జరుగుతుందని తహసిల్దార్ కె విజయ్‌కుమార్ అన్నారు. బుధవారం ఎమ్మార్వో కార్యాలయంలో డ్రాఫ్ట్ ఓవర్ లిస్టు ప్రచురణ వివరాలపై కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, టిడిపి రాజకీయ పార్టీ నేతలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. దీనికి సంబంధించిన ఎన్నికల నియమావళి, నిబంధనలను తహసిల్దార్ రాజకీయ పార్టీల నేతలకు వివరించడం జరిగింది. జిల్లా ఎన్నికల అధికారుల ఆధేశాల మేరకు సకాలంలో ఎక్కువ సంఖ్యలో ఉన్న పోలింగ్ కేంద్రాలను గుర్తించి కొత్త వాటి ఏర్పాటుకు పై స్థాయికి నివేదికలు పంపవల్సి ఉన్నదని తహసిల్దార్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో వై శశిధర్, కె శ్రీనివాస్, సొల్లు బాబు, ఎస్‌కె ఫయాజ్‌లతో పాటు పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

## పార్థివ దేహాలకు నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్ పార్థీవ దేహాలకు నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. చొప్పదండి పట్టణానికి చెందిన మాచర్ల హన్మంతు అనారోగ్యంతో మృతి చెందగా ఆయన సందర్శించి బౌతిక గాయానికి నివాళులు అర్పించి కుటుంబసభ్యులను ఓదార్చారు. అనంతరం మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామానికి చెందిన తమ్మిడి కొమురయ్య గుండెపోటుతో మరణించగా పార్థివ దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మాచర్ల సౌజన్య వినయ్‌కుమార్, ఎంపిటిసి గొల్ల సునంద గట్టయ్య, జిల్లా మున్సిపల్ కౌన్సిల్ ఫోరం వడ్లూరి గంగరాజు, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, మాజీ కో ఆప్షన్ జహీరోద్దిన్, సీపెల్లి గంగయ్య, చోటు, భూమయ్య, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు శ్రీప్రగతి విద్యార్థి ఎంపిక

రామడుగు ప్రభాతవార్త:

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆద్వర్యంలో నిర్వహించిన తైక్వాండో పోటీలలో అండర్ 25 కెజిఎస్ విభాగంలో శ్రీ ప్రగతి హై స్కూల్‌కి చెందిన ఆరవ తరగతి విద్యార్థి బొజ్జ ప్రణయ్ అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ రాధాకృష్ణ తెలిపారు. అనంతరం విద్యార్థిని బొజ్జ ప్రణయ్ తైక్వాండో మాస్టర్ సంతోష్‌ను పాఠశాల యాజమాన్యం ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు అభినందించారు.

# ములుగు వార్త

## సామాజిక న్యాయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శిగా మధు

ములుగు, డిసెంబర్ 13, ప్రభాతవార్త :



జిల్లా సామాజిక న్యాయ వేదిక ప్రధాన కార్యదర్శిగా వెంకటాపూర్ మండలంలోని గుర్రంపేట గ్రామానికి చెందిన దామెరుప్పుల స్వామిని నియమించారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం గుర్రంపేట గ్రామానికి చెందిన మధు స్వామి కుమ్మరి సామాజిక వర్గానికి చెందిన గాయత్రి మాతా ఉపవాసాలు సంఘ సేవలుగా మంచి పేరు గుర్తింపు కలిగిన నాయకుడు. సామాజిక న్యాయం కోసం అతని సేవలు అవసరం ఉన్నాయని భావించి ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శిగా, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ ఇర్ప ప్రభాకర్ నియమించారు.

## ఆల్ఫోర్స్ విద్యార్థిని జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక

రామడుగు ప్రభాతవార్త:

మండలంలోని గోపాల్‌రావుపేట ఆల్ఫోర్స్ పాఠశాలకు చెందిన జి. సుదీష్ణ ఈనెల 3న తెలంగాణ హ్యాండ్‌బాల్ అసోసియేషన్ వారి ఆద్వర్యంలో ఎల్బీ స్టేడియం హైద్రాబాద్ లో నిర్వహించిన జూనియర్ బాలికల పోటీలలో అత్యంత ప్రతిభ కనబర్చి ఈనెల 16 నుండి 18 వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని వారణాసిలో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు విద్యాసంస్థల చైర్మెన్ వి. నరేందర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థినిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శిగా నూనె సత్యం

రామడుగు ప్రభాతవార్త:

మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన నూనె సత్యంను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు నియమిస్తున్నట్లు ఎస్సీ సెల్ మండల అద్యక్షులు జక్కుల బాబు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు బుధవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేతులమీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. మండలంలో పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని కోరారు. తన నియమకానికి సహకరించిన వారందరికి నూనె సత్యం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన అద్యక్షుడు పంజాల శ్రీనివాస్ గౌడ్, కాడే శంకర్, ఎంపిటిసి సభ్యులు జవ్వాజి హరీష్, ఆసీఫ్, మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జవ్వాజి అజయ్, గ్రామశాఖ అద్యక్షులు కర్ణ శ్రీను, నీలం లక్ష్మణ్, చంద్రయ్య, అనిల్, శేఖర్, గాదం మాణిక్యం, బిరెడ్డి సంతోష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కళాకారుల సమాఖ్య నూతన కమిటి ఎన్నిక

వీణవంక, ప్రభాత వార్త:

జిల్లా సాంస్కృతిక సంస్థల కళాకారుల సమాఖ్య అధ్యక్షుడు వైయస్ శర్మ హుజురాబాద్ డివిజన్ అధ్యక్షుడు తాండ్ర శంకర్, మండల అధ్యక్షులు గడ్డం నారాయణతో పాటు ముఖ్య అతిధిగా జిల్లా ఉపాధ్యక్షుడు బోళ్ళ కొమురవెళ్ళి అదేశానుసారం బుధవారం వీణవంక మండలం వల్భాపూర్ గ్రామ సంస్కృతి సంస్థల కళాకారుల సమాఖ్య నూతన కమిటి ఎన్నుకోబడింది. గౌరవ అధ్యక్షులుగా మాజీ ఎంపిపి పల్లె రాజమల్లు, అధ్యక్షుడు నాంపల్లి కుమారస్వామి, ఉపాధ్యక్షులు మాషబత్తుల మల్లయ్య, న్యాలి సంపత్, ప్రధాన కార్యదర్శి ఎలుక దేవాల్ రెడ్డి, కార్యదర్శులు మారముల్ల సమ్మయ్య, కూన రాజు, సదానందంతో పాటు ప్రచార కార్యదర్శి న్యాలి సాంబయ్యలు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారని డివిజన్ అధ్యక్షులు శంకర్ తెలిపారు.

# గ్రామ సభలో సమస్యలు వెల్లువ..

**గ్రామ సమస్యలు పరిష్కరించండి**

**కోతులతో ఇబ్బందులు పడుతున్నాం**

**త్రాగు నీరు, డ్రైనేజీలు**

**పారిశుద్ధ్యం, అస్తవ్యస్తంగా రోడ్లు**



మంగపేట డిశంబర్13, ప్రభాతవార్త

మంగపేట మండలంలోని కమలాపురం మేజర్ గ్రామ పంచాయితీలో అనేక సమస్యలు ఉన్నాయని వాటిపై దృష్టి సారించాలని, ముఖ్యంగా త్రాగు నీటి సరఫరా, గ్రామంలో కోతులు బెడద ఎక్కువగా ఉందని వాటిని పట్టుకుని అడవుల్లో విడిచి పెట్టాలని, గ్రామంలో రోడ్లు అస్థవ్యస్తంగా ఉన్నాయని, డ్రైనేజీలు శిధిలావస్తకు చేరడంతో సైడు కాల్వల్లో నీరు అంతా రోడ్డు మీదుగా ప్రవహిస్తున్నాయని, గ్రామ పంచాయితీ ప్రక్కనే ఉన్న చికెన్ సెంటర్‌లు అక్కడి నుండి వేరే ప్రాంతానికి మార్చాలని, రైతులు ధాన్యం ఆరపోసుకోవడానికి స్థలం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు దానికి ప్రత్యేక స్థలాన్ని కెటాయించాలని అనేక సమస్యలు బుధవారం నూతన గ్రామ కార్యదర్శి జంపాల అరుణ్‌కు గ్రామస్తులు ఎకరువు పెట్టారు. ఈమధ్య చాలా కాలంగా గ్రామ సభలు జరగక పోవడం, అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రావడంతో అటు కాంగ్రేస్ పార్టీ నుండి ఇటు బీఆర్ఎస్ పార్టీ ఉండి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు గ్రామ సభకు హాజరయ్యారు. గ్రామంలో అనేక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు. గ్రామంలో త్రాగు నీటి సమస్య ఉందని, మిషన్ భగీరథ నీళ్ళు గ్రామంలోని కొన్ని ప్రాంతాల్లోకి మాత్రమే వస్తున్నాయని కొన్ని వీధుల్లో మిషన్ భగీరథ కోసం వాటర్ ట్యాంకులు నిర్మించి వాటిని ప్రారంభించకుండా వదిలేశారని అవి శిధిలావస్థకు చేరుతున్నాయని వెంటనే వాటికి పైప్ లైన్లు కనెక్షన్ ఇచ్చి గ్రామస్తులకు నీటి సరఫరా చేయాలని గ్రామస్తులు గ్రామ కార్యదర్శి అరుణ్ దృషికి తీసుకు వెళ్ళారు. అదే విధంగా గ్రామంలో కోతులు బెడద ఎక్కువైందని ఇళ్ళల్లోకి చొరబడి ఇబ్బందులకు గురి చేస్తున్నాయని గతంలో అనేక సార్లు గ్రామ కార్యదర్శుల దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందని ఈసమస్యపై దృష్టి సారించాలని గ్రామస్తులు కోరారు. అదే విధంగా గ్రామంలో చాలా చోట్ల డ్రైనేజీలు శిధిలావస్తకు చేరాయని దీనితో మురుగు నీరు రోడ్లపై నుండి వెళ్ళుతుండటంతో ఇబ్బందిగా ఉంటుందని శిధిలావస్థకు చేరిన డ్రైనేజీలను గుర్తించి నూతనంగా డ్రైనేజీలను నిర్మించాలని గ్రామస్తులు కోరారు. గతంలో చికెన్ సెంటర్‌లను జిల్లా కలెక్టర్ వేరే ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు అయినా దానిని కార్యరూపం దాల్చ లేదని వెంటనే వాటిని అమలు చేయాలని గ్రామస్తులు కోరారు. రైతులు ధాన్యం ఆరపోసుకోవడానికి ఎక్కడా స్థలం లేక పోవడంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని వారి ప్రత్యేకంగా ఏదైనా స్థలం ఇవ్వాలని రైతులు కోరారు. గ్రామ శివారులో హనుమాన్ టెంపుల్ వద్ద గ్రామ పంచాయితీకి అటవీశాఖ అధికారులు అప్పగించారు ఆస్థలాన్ని రైతులకు కెటాయించాలని గ్రామస్తులు కోరడంతో ఆస్థలాన్ని పరిశీలించి నిర్ణయం తీసుకుందామని కార్యదర్శి తెలిపారు. గ్రామంలో ఉన్న రెవెన్యూ స్థలాలు ఆక్రమణకు గురవుతున్నాని వాటికి రక్షణ కల్పించాలని గ్రామస్తులు కోరారు. రోడ్లు గుంతల మయంగా ఉన్నాయని నూతన రోడ్డు వేయాలని పాడైన రోడ్లకు మరమ్మత్తులు చేయాలని కోరారు.



అయితే ముఖ్యంగా గ్రామ పంచాయితీ సిబ్బంది, పారిశుద్ధ్యం, డ్రైనేజీలు, త్రాగునీరు, మిషన్ భగీరథ, అనేక సమస్యలపై దృష్టి సారించడం జరిగిందని కొత్తగా రావడం ఎన్నికలు మొదలు కావడంతో కొన్ని పనులు ఆగిపోయాయని వాటిని తిరిగి మొదలు పెడతామని గ్రామ కార్యదర్శి అరుణ్ తెలిపారు. ఈకార్యక్రమంలో పీఏసిఎస్ డైరెక్టర్ శిద్దంశెట్టి లక్ష్మణ్‌రావు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, గ్రామస్తులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కారిస్తా

**-నాయకున్ని కాదు మీ సేవకున్ని...**

**-ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్**

పెగడపల్లి – ప్రభాతవార్త :

నియోజవర్గంలో అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కారిస్తానని, నాయకున్ని కాదు మీ సేవకున్ని అని ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. నూతనంగా ఎమ్మెల్యేగా ఎన్నికై పెగడపల్లి మండలానికి వచ్చిన సందర్బంగా నాయకులు, ప్రజా ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఆనంతరం పెగడపల్లి పద్మనాయక కళ్యాణమండపములో ఏర్పాటు చేసిన ప్రజా అభినంధన సభలో నాయకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించి శుభకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్ మాటా డుతూ తన విజయం కోసం కృషి చేసిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం ఆమలు చేయనున్న ఆరు గ్యారంటీ పథకాలను 100 రోజుల్లో ఆమలు చేస్తామని అన్నారు. ప్రభుత్వం ఆమలు చేస్తున్న పథకాలను అర్హులకు అందేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. మీ సమస్యలలో మీ కుటుంబ సభ్యునిగా సేవలు అందిస్తానన్నారు. ధర్మపురి నియోజకవర్గ అభివృద్దే నా ధ్యేయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, టిపిసీసీ క్యాంపనింగ్ జాయింట్ కన్వీనర్ గజ్జెల స్వామి, నాయకులు



అక్కినపెల్లి కుమార్, ఒరుగల శ్రీనివాస్, సర్పంచ్‌లు తాటిపర్తి శోభరాణి, ఇస్లావత్ తిరుపతి నాయక్, ఎంపిటీసీ సభ్యులు కడారి సుప్రియ తిరుపతి, సింగసాని విజయలక్ష్మి స్వామి, పూసాల శోభ తిరుపతి, ఉపాధ్యక్షులు సంది మల్లారెడ్డి, తడగొండ రాజు, ప్రధాన కార్యదర్శులు గోగూరి సతీష్ రెడ్డి, చాట్ల విజయ భాస్కర్, నాయకులు ప్రవీన్ కుమార్, చాట్ల ప్రశాంత్, కుంచె రాజేంధర్, ఐతరవేని కొమురయ్య, లింగంపెల్లి మహేష్, సత్యం, చెట్ల కిషన్, శ్రీరాం అంజయ్య, అమరేంధర్ రెడ్డి, రామ గౌడ్, వంశీధర్ రావు, శ్రీదర్ రావు, మల్యాల ఎల్లయ్య, కొత్తూరి విష్ణు, రమేశ్, రాజేశం గౌడ్, బొడ్డు రమేష్, శ్రీను నాయక్, రమేష్ నాయక్, ఆడప తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

**ఏటూరునాగారం వార్త**

మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

## గులాబి రంగు పురుగు నివారణపై రైతులకు అవగాహన



రుదర్రంగి ప్రభాతవార్త:

రుద్రంగి మండలం దేగావత్ తండా గ్రామంలో వ్యవసాయ శాఖ అధ్వర్యంలో జిల్లా ఏరువక కేంద్రం శాస్త్రవేత్తలు గులాబి రంగు పురుగు నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గులాబి రంగు పురుగు నివారణపై క్షేత్ర దినోత్సవంలో భాగంగా గులాబి రంగు పురుగు లక్షణాలు,నివారణపై రైతులకు అవగాహన కల్పించడం జరిగిందనారు. గులాబి రంగు పురుగు నివారకు వేసవిలో దుక్కులు చేయడం, పంట మార్పిడి, గ్రుడ్లు పువ్వలు నాశనం చేయాలన్నారు. పంటను 180 నుండి 200 రోజులు మించకుండా పంటను తీసివేయాలన్నారు. య్యూట్యబ్ ఛానల్ ద్వారా గులాబి రంగు పురుగు నివారణతో పాటు వ్యవసాయ పద్దతులపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యకమ్రంలో శాస్త్రవేత్తలు రాజేంద్రప్రసాద్, మధన్‌మోహన్, ఎంపీపీ గంగం స్వరూపరాణి, వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య, సర్పంచ్ దేగావత్ సరిత, నాయకులు గంగం మహేష్, దేగావత్ తిరుపతి, శ్యాంసుంధర్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆది గెలుపుతో గ్రామంలో లడ్డు ప్రసాదం పంపిణీ



రుదర్రంగి ప్రభాతవార్త :

అసెంబ్లీ ఎన్నికల్లో వేములవాడ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ గెలుపొందటంతో హర్షం వ్యక్తం చేస్తూ రుద్రంగి కాంగ్రెస్ నాయకులు గ్రామంలో బుధవారం ఇంటింటికి వెళ్లి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రుద్రంగి ముద్దు బిడ్డా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్‌ను గెలిపించినందుకు రుద్రంగి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో మండలంలో అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు తూం జలపతి, గ్రామశాఖ అధ్యక్షులు సామ మోహన్, సర్పంచ్ తర్రె ప్రభలతమనోహర్, డీసీసీ చెలుకల తిరుపతి, కాంగ్రెస్ నాయకులు ఎర్రం గంగ నర్సయ్య, గడ్డం శ్రీనివాస్, ఇప్ప మహేష్, సూర యాదయ్య, వెంకటేష్, ధర్న మల్లేశం, పూదరి మహిపాల్, ఎర్రం అరవింద్‌లతో పాటు పాల్గొన్నారు.

## ఉచిత వృత్తి శిక్షణ తరగతులు ప్రారంభం

రామగిరి–ప్రభాతవార్త

ఆర్జీ3,ఏపీఏ ఏరియాలోని సింగరేణి సేవా సమితి ఆద్వర్యంలో వివిధ విభాగాలలో ఉచిత వృత్తి శిక్షణ కొరకు దరఖాస్తులు చేసుకున్న మహిళా అభ్యర్థులకు సెంటినరి కాలని లోని సేవా భవనం నందు తేది 14-10-2023 రోజున ఉదయం 10:00 గంటలకు నిర్వహించనున్న ఉచిత వృత్తి శిక్షణ తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా వివిధ వృత్తి శిక్షణ తరగతులను ప్రారంభించబడునని రామగుండం-3 ఏరియా పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవిందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# శివాలయంలో ఘనంగా పోలిపాడ్యమి వేడుక

### అమ్మవారికి ఒడిబియ్యం నింపిన భక్తులు

గూడూరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త

పవిత్ర కార్తీకమాసానికి వీడ్కోలు చెపుతూ మరో పవిత్ర మాసమైన ఆశ్వీయుజ మాసానికి స్వాగతం పలుకుతూ బుధవారం స్థానిక సనాతన శివాలయంలో పోలి పాడ్యమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శివకేశవులకు ప్రీతి పాత్రమైన మాసాలుగా చెప్పుకునే కార్తీక, ఆశ్వీయుజ మాసాల్లో అటు శివాలయాల్లో, ఇటు వైష్ణవాలయాల్లో భక్తుల రద్దీ అధికంగా ఉంటుంది. ఈ క్రమంలోనే నెల రోజుల పాటు స్థానిక శివాలయంలో కార్తీక మాసోత్సవాలు నిర్వహించి మంగళవారం నాటితో వాటికి ముగింపు పలకగా బుధవారం ఆశ్వీయుజ మాసానికి భక్తులు స్వాగతం పలికారు. ఇక పోలి పాడ్యమి విషయానికొస్తే ఈరోజు దీపం వెలిగించి దేవతలను పూజిస్తే కార్తీకమాసమంతా దీపాలు వెలిగించిన పుణ్యం లభిస్తుందని పెద్దల మాట.



ఈ కారణంగానే భక్తులు పోలి పాడ్యమికి అంత ప్రాధాన్యతనిస్తారు. ఈ క్రమంలో పోలి పాడ్యమి సందర్భంగా బుధవారం తెల్లవారుజామున్నే భక్తులు పట్టణ సమీపంలోని పాకాలవాగుకు చేరుకొని పవిత్ర స్నానాలను ఆచరించారు. అనంతరం దీపాలు వెలిగించి పూజలు జరిపి గంగా హారతి పట్టారు. ఈ సందర్భంగా ఇసుకతో తయారు చేసిన శివలింగానికి (సైకత లింగం) పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఇక్కడ ఈ కార్యక్రమం ముగిసిన తర్వాత మహిళా భక్తులు పెద్దెత్తున శివాలయానికి చేరుకొని విగ్రహాల రూపంలో ఉన్న శివపార్వతులను దర్శించుకున్నారు. ఒడిబియ్యం కలిపి అమ్మవారికి అర్చకుల వేద మంత్రాల మధ్య ఒడి నింపారు. ఆలయంలోని శివలింగానికి ప్రత్యేక పూజలు,



అభిషేకాలు నిర్వహించి మంగళహారతి పట్టారు. అదేరోజు రాత్రి శివాలయం వద్ద మహిళా భక్తులు సామూహిక అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.

# కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకుంటా

### -కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ
### -ఎమ్మెల్యే భూక్య మురళినాయక్

మహబూబాబాద్,డిసెంబర్13,ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రతి ఒక్క కార్యకర్తను కంటికిరెప్పలా కాపాడుకుంటామని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. జిల్లాలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో



బుధవారం ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే విడతలో లక్షతో పాటు ఒక తులం బంగారం కూడా కానుకగా ఇస్తామన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన వారిని గుర్తించి వారికి సంక్షేమ పథకాలు అందుతాయని ఎలాంటి అవకతవకలు లేకుండా నేరుగా లబ్ధిదారునికి అందేలా కృషిచేస్తామన్నారు. ప్రతి నిరుపేద మహిళను ఆదుకుంటామని కాంగ్రెస్‌పార్టీ ఎప్పుడు బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటుందని అన్నారు. గత ప్రభుత్వాల నియంత పాలనను చూసి ప్రజలే తిరుగబడి ప్రజలకు న్యాయం చేసే కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినరెండు రోజుల్లోనే రెండు గ్యారెంటీలను అమలు చేశామని 100రోజుల్లో మిగిలిన గ్యారెం టిలను అమలు చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతుభరోసా కింద రూ.15వేలు, కౌలురైతులకు కూడా వర్తించే విధంగా కృషిచేస్తామన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వంలో భూములు కోల్పోయిన వారికి కొత్తచట్టం ద్వారా వారి భూమి వారికి వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. 2014కు ముందు



తెలంగాణ ప్రజలకు ఉన్న సుఖసంతోషాలు మళ్లీ ఇప్పుడు వచ్చాయని వారి మోహంలో అవి స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని పెద్దగూడూరుకు చెందిన 53మందికి, మహబూ బాబాద్‌కు చెందిన 40మందికి చెక్కులను పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పోతురాజు, ఖలీల్, వెంకటేశ్వర్లు, రాంరెడ్డి, తహశీల్దారు భగవాన్‌రెడ్డి, పెద్దగూడూరు తహశీల్దారు అశోక్‌కుమార్, టిపిసిసి సోషల్ మీడియా కోఆర్డినేటర్ బానాల శ్యామ్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## 10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

### రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పేద ప్రజల పాలిట వరం

నర్సంపేట డిసెంబర్ 13 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వందరోజుల్లో 6 గ్యారెంటీలను అమలు చేస్తాం అని చెప్పిన మాటలలో భాగంగా ఆరోగ్యశ్రీ పథకం 10 లక్షల రూపాయలతో కూడిన ఉచిత వైద్యం కార్యక్రమాన్ని బుధవారం నర్సంపేట పట్టనంలోని ప్రభుత్వ జిల్లా ఆసు పత్రిలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రారంభించి అనంతరం ఆయన మాట్లాడుతూ పేద ప్రజలందరికి నాన్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వలక్ష్యం అని అన్నారు.అందులో భాగంగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 10 లక్షల రూపాయలవరకు ఉచిత వైద్యం అందిచడం జరుగతుందన్నారు. ఆ నాడు 2004 లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత తీసుకొచ్చినటువంటి రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని తురువాత తెలంగాణ నూతన రాష్ట్రం ఏర్పడ్డాక కేసిఆర్ ఈ పథకాన్ని నీరుకార్చారని అన్నారు.ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్




ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు.గతంలో కంటే మెరుగ్గా ఈ ఆసుపత్రిని అభివృద్ధి చేస్తానని అన్నారు.అనుభవం కలిగిన వైద్యుల సలహాయంతో 126 రకాల నాన్యమైన వైద్యాన్ని అందిస్తాం అన్నారు.

## మంత్రి కొండా సురేఖకు శుభాకాంక్షలు తెలిపిన ఆలయ అధికారులు

పోచమ్మ మైదాన్, డిసెంబర్ 13, ప్రభాత వార్త

తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయ శాఖ మంత్రి కొండా సురేఖను వరంగల్ శ్రీ భద్రకాళి దేవాలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి శేషుభారతి, దేవాలయ అర్చకులు సత్యంలు హైదరాబాద్ జూబ్లీ హిల్‌నసలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందించడంతో పాలు అమ్మవారి శేష వస్త్రాలు, ప్రసాదాలను అందజేశారు. అలాగే భద్రకాళి ఆలయానికి రావల్సిందిగా ఆలయ ఈవో ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జోన్ డిప్యూటీ కమిషనర్ టి.కాంతారావు, వరంగల్ జిల్లా సహాయ కమిషనర్ రామల సునీత తదితరులు ఉన్నారు.



## కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణి చేసిన ఎమ్మెల్యే

గూడూరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త



మండలంలో కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాల క్రింద ఆర్థికసాయం మంజూరైన లబ్దిదారులకు బుధవారం మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ చెక్కులు పంపిణి చేసారు. మానుకోటలోని ఆయన క్యాంపు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 53 మంది లబ్దిదారులకు ఈ చెక్కులు పంపిణి చేసినట్లు తహసిల్దార్ అశోక్‌కుమార్ తెలిపారు. ఇందులో 48 మంది ఎస్టీలు, ఇద్దరు ఎస్సీలు, ముగ్గురు ఇబిసి వర్గాల వారు లబ్ది పొందగా ప్రభుత్వ పరంగా మొత్తం రూ.53.06 లక్షల ఆర్థికసాయం అందుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొల్లికొండ మధు, జిల్లా ఉపాధ్యక్షుడు చంటి స్వామి, వీరస్వామి, నరేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్తన్నను కలిసిన ములుగు కాంగ్రేస్ జిల్లా నాయకులు

ములుగు, డిసెంబర్ 13, ప్రభాతవార్త :



భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును ములుగు కాంగ్రేస్ జిల్లా నాయకులు భూపాపల్లి జిల్లా మంజూర్ నగర్‌లో జరిగిన కార్యక్రమానికి హాజరైన సందర్భంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన ఎన్నికల్లో సత్యనారాయణ రావు భారీ మెజార్టీతో గెలుపొందడంతో వారు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, కాంగ్రేస్ పార్టీ జిల్లా నాయకులు రియాజ్ మీర్జా, కాంగ్రేస్ పార్టీ ములుగు పట్టణ అధ్యక్షులు చింతనిప్పుల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా

### -డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్

మరిపెడ,డిసెంబర్13,ప్రభాతవార్త

సుదీర్ఘంగా ఉన్న వీఆర్‌ఏల సమస్యల సమస్యల పరిష్కారానికే తనవంతు కృషిచేస్తానని డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. బుధవారం మున్సిపాలిటి కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో వీఆర్‌ఏల మండల యూనియన్ అధ్యక్షుడు తూళ్ల హుస్సెన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వీఆర్‌ఏల వారసత్వ ఉద్యోగాలు, మరణించిన వారి కుటుంబాలకు జీవనోపాధి, సమ్మెచేసిన రోజులకు వేతనాలు చెల్లించే విషయం, 33శాతం పిఆర్‌సి చెల్లించుటకై సంబందిత మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సిఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడి సమస్యల పరిష్కారానికై కృషిచేస్తానన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో మండల వీఆర్‌ఏలు నాగమణి, వినయ్, రాజు, నాగరాజు, తిరుపతయ్య, ప్రణయ్, విజయ్, ఖాధర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# కానిస్టేబుల్ ఆలీ సేవలు అభినందనీయం



## పోలీసు అధికారుల అభినందనలు

**పోచమ్మ మైదాన్, ప్రభాత వార్త**

ఇతర రాష్ట్రాల్లో చోరీలకు పాల్పడిన నిందితుల సమాచారాన్ని అందించి నిందితులను పట్టుకోవడంలో సహకరిస్తున్న వరంగల్ పోలీసు కమిషనర్‌రేట్ కానిస్టేబుల్ మీర్ మహమ్మద్ ఆలీని అభినందిస్తూ తమిళనాడు, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలకు చెందిన పోలీసు ఉన్నతాధికారులు పంపించిన ప్రశంసా పత్రాలను వరంగల్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝూ కానిస్టేబుల్ ఆలీకి పోలీసు కమిషనర్‌రేట్ కార్యాలయంలో బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా వరంగల్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి పోలీసు అధికారి తమకు అప్పగించిన పనులను తనవంతు బాధ్యతగా గుర్తించి విధులు నిర్వహిస్తే వ్యక్తిగత గుర్తింపుతో పాటు తెలంగాణ పోలీసులకు జాతీయ స్థాయిలో కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయని తెలుపుతూ ఆలీని అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మట్టెవాడ ఇన్స్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రాల పనితీరు మెరుగుపడాలి

**సమయపాటించాల్సిన వైద్యులు సిబ్బంది**

**ప్రజల కోసమే ఏజెన్సీలో ఆరోగ్య కేంద్రాలు నిర్మించింది**

**ఆరోగ్య కేంద్రాల్లో ఎవరు లేకపోతే రోగులు ఎలా వస్తారు**

**అసలు మెడికల్ ఆఫీసర్ ఆసుపత్రి నిర్వహణ లేనట్లు ఉంది**

**అసలు ఆసుపత్రికి పేషెంట్లు వస్తేనే కదా చూసేది**

**ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**మేడారం, ప్రభాతవార్త :**

ఏజెన్సీలో నెలకొల్పిన ఆరోగ్య కేంద్రాల పనితీరు అంతంత మాత్రంగానే ఉందని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఆదివాసీలకు వ్యాధులు ప్రబలితే వైద్యం చేయాలని, ఆసుపత్రిలు నెలకొల్పితే వైద్యులు సిబ్బంది సమయపాలన పాటించకపోవడం ఏ మాత్రం బాలేదు. జిల్లా వైద్యాధికారి అప్పయ్యతో కలిసితో కలెక్టర్ కొడిశెల ఆసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రి నిర్వహణ తనిఖీ చేశారు. వైద్యులు తమ సిబ్బంది హాజరు లిస్టును తనిఖీ చేసి రిజిష్టర్ మెంటినెన్స్ కూడా సక్రమంగా లేదన్నారు. ఏజెన్సీలో నెలకొల్పిన ఆరోగ్య కేంద్రాలు ఈ విధంగా ఉంటే ప్రజల ఆరోగ్యం ఏ విధంగా ఉంటుంది అని అన్నారు.

**ఆసుపత్రి నిర్వహణ బాగుంటేనే పేషెంట్లు వచ్చేది**

స్థానికంగా వైద్యులు సిబ్బంది ఉండి ఆసుపత్రి నిర్వహణ విషయం తెలిస్తేనే రోగులు వైద్యం కోసం వస్తారు. భవనం చుట్టూ పిచ్చిచెట్లు, చెత్తా చెదారం ఉంటే ఎవరైనా వస్తారా అని నిలదీశారు. అంతేకాకుండా మందులు నిల్వ చేసే గదిని ఈ విధంగా ఉంచడం ఏమిటి అని ప్రశ్నించారు. జిల్లా వైద్యులు అప్పయ్య మాట్లాడుతూ .. కొద్దిగానే మందులు ఉన్నాయి. కానీ సర్దిపెట్టడం లేదు. అంతేకాకుండా ఈ మెడికల్ ఆఫీసర్ మరొక వైద్యాధికారి కొత్తగా వచ్చారు. పై అధికారుల సూచనలు, సలహాలు తీసుకుంటున్నారు. బంధాలకు చెందిన ఆగబోయిన సంధ్య, మరొక వ్యక్తి వ్యాధి సోకి మృత్యువుతో పోరాడుతున్నారు. ఆ ఇద్దరిని తీసుకుని ఎంజీఎంలో అడ్మిట్ చేయించారు. మెరుగైన వైద్యం అందించి ప్రాణాలు కాపాడారని తెలిపారు.

**కలెక్టర్ దృష్టికి కొడిశెల ఆసుపత్రి సమస్యలు**

కొడిశెల ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్ళారు. పారీ కూడా లేదని తెలిపారు. దీని ప్రతిపాదనలు పంపించాలని తాడ్వాయి ఎంపీడీవో సత్యఆనంద ప్రసాద్‌ను ఆదేశించారు. ఇంకా ఏమైనా సమస్యలు నెలకొన్నట్లు అయితే తమ దృష్టికి తెలపాలన్నారు. కలెక్టర్ వెంట తాడ్వాయి తహసిల్దార్ తోట రవీందర్, కొడిశెల మెడికల్ అధికారి వైద్యులు ప్రవీణ్ తదితరులు ఉన్నారు.





# రాయినిగూడెం ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన పీఓ





**ములుగు, డిసెంబర్ 13, ప్రభాతవార్త :**

ములుగు మండలం రాయినిగూడెం గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల బాలురను ఏటూరునాగారం ఐటిడిఏ పీఓ అంకిత్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీర్లు చేపట్టిన మరమ్మతులు పనులు పూర్తి చేయడం, తరగతి గదులను పరిశీలిం చడం, టైం టేబుల్ ప్రకారం సిలబస్ పూర్తి చేయడం తదితర అంశాలపై ప్రధానోపాధ్యా యుడిని అడిగి తెలుసుకున్నారు. స్కూల్‌లో సోలార్ వాటర్ హీటర్ లభ్యత, ఆర్ఓ వాటర్ ప్లాంట్ పనితీరు, నిర్వహణపై ప్రధానోపాధ్యా యులు తెలుసుకున్నారు. నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని అన్నారు. వంట గదిలో వండిన ఆహారం దాని రుచిని పరిశీలించి, మార్గదర్శకాల ప్రకారం మెనూని అనుసరించడం పై వార్డెన్ తో విచారించారు. విద్యార్థులందరికీ తగినంత ఆహారాన్ని అందిం చడం, డైనింగ్ హాలులో మెను చార్ట్‌ను పరిశీలించారు. ఎస్ఎస్‌సి విద్యార్థులతో ఇంటరాక్ట్ అయి సిలబస్ పూర్తి చేయడం ఫార్మెటివ్, అసిసెస్‌మెంట్ 1, 2 లో వచ్చిన మార్కులు, సబ్జెక్టులో బోధించడంలో అన్ని సబ్జెక్టులపై సరైన అవగాహన అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడాలని ఆయన సూచిం చారు. కంప్యూటర్ ల్యాబ్‌ను తనిఖీ చేసి సిస్టంల లభ్యత పై అమెజాన్ కంపెనీ బోధకుడితో విచా రించారు. విద్యార్థులకు ప్రాథమిక బోధన జరిగేలా చూడాలని ఆయన పేర్కొన్నారు.

# వరంగల్ వార్త

## ఎల్కతుర్తిలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**ప్రభాతవార్త, ఎల్కతుర్తి:**

మండలంలోని దామెర చింతలపల్లి తిమ్మాపూర్ కేశపూర్‌తో పాటు మండల కేంద్రంలో తహసిల్దార్ జగత్ సింగ్ ఆధ్వర్యంలో ఎంపీపీ మేక స్వప్న ముఖ్య అతిథులుగా హాజరై లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వంలో కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ మొదలగు చెక్కులను లబ్ధిదారులకు చాకచక్యంగా ఎప్పటికప్పుడు పంపిణీ జరుగాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జగత్ సింగ్‌తో పాటు ఎంపీపీ మేకల స్వప్న, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కడారి రాజు, స్థానిక సర్పంచ్ నిరజంన్ రెడ్డి, సర్పంచ్ రమాదేవి లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్‌టిఎస్ రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడిగా వెంకన్న మాదిగ



**ప్రభాతవార్త, ఎల్కతుర్తి:**

మండలంలోని దామెర గ్రామానికి చెందిన సాతురి వెంకన్న మాధిగ పోలిట్ బ్యూరోగా నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు మెడి పాపయ్య అన్నారు. ఈ సందర్భంగా వెంకన్న మాదిగ మాట్లాడుతూ.. ఎంఆర్‌పిఎస్ రిజర్వేషన్ పోరాట సమితిలో మందకృష్ణ మాదిగతో పాదయాత్రలో పని చేసి హక్కుల సాధనలో పని చేసానని ఈ సందర్భంగా వెంకన్న అన్నారు. నాకు పదవి అప్పజెప్పిన నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని, నాపై ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా హక్కుల సాధనకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మెడి పాపయ్యతో పాటు ఎంఆర్‌పిఎస్ నాయకులు ఉన్నారు.

## మరణించిన బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం

**ఏటూరునాగారం రూరల్, ప్రభాతవార్త:**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన రొయ్యూరు బీఆర్ఎస్ కార్యకర్త జాడి లక్ష్మణస్వామి కుటుంబానికి రొయ్యూరు బీఆర్ఎస్ కార్యకర్తలు అందరు కలిసి రూ. 25వేలు ఆర్థిక సహాయం చేశారు. ఆ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందంటూ కార్యకర్తలు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు కుర్మ శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ సమత ఈశ్వర్, ఎంపీటీసీ జాడి లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు అల్లంల బుచ్చయ్య, తీగల సమ్మయ్య, కావిరి అర్జున్, బెడిక రమేష్, దేవులపల్లి సమ్మయ్య, కొండగొర్ల తిరుపతి, సోదరి రమేష్, గట్టు నర్సింహులు, ఆకుదారి గంగాదర్ తదితరులు పాల్గొన్నారు.



జనగామ వార్త



# ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కార్తీక్, నితీష్ నియామకం

*జనగామ టౌన్, డిసెంబరు 13 (ప్రభాతవార్త) :* ఏబీవీపీ 69వ జాతీయ మహాసభలు దేశరాజధాని ఢిల్లీలో నిర్వహించడం జరిగిందని, ఈ జాతీయ మహాసభలలో గుంటుపల్లి కార్తీక్, దేవులపల్లి నితీష్‌లను రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమిస్తున్నట్లు ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జానారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గుంటుపల్లి కార్తీక్, దేవులపల్లి నితీష్ గతంలో విద్యారంగ సమస్యలపట్ల అనేక ఉద్యమాలు నిర్వహించి విద్యారంగ సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. గుంటుపల్లి కార్తీక్ బీజీ మొదటి సంవత్సరం దేవులపల్లి నితీష్ బీకాం సెకండ్ ఇయర్ చదువుతున్నారని, గతంలో కార్తీక్ కళాశాల ఉపాధ్యక్షులుగా, మండల కన్వీనర్‌గా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పనిచేశారన్నారు. నితీష్ కళాశాల ప్రెసిడెంట్‌గా,





నగర ఉపాధ్యక్షులుగా పనిచేశారన్నారు. వీరు విద్యారంగ సమస్యలతోపాటు విద్యార్థులను జాతీయ వాదులుగా తీర్చిదిద్దంలో కీలకమైన పాత్ర పోషించారని, రానున్న రోజులలో విద్యారంగ సమస్యలను పరిష్కరిస్తూనే ఏబీవీపీ బలోపేతం చేస్తారని నమ్మకంతో రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు జానారెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించినందుకు ఏబీవీపీని ఉన్నతస్థాయిలో తీర్చిదిద్దే విధంగా ఆర్గనైజేషన్ బలోపేతం కోసం కృషి చేస్తామన్నారు. విద్యారంగ సమస్యలపట్ల అనేక కార్యక్రమాలను నిర్వహిస్తామని, తమనపై నమ్మకం ఉంచి బాధనయత అప్పగించినందుకు ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షులు జానారెడ్డి, ఏబీవీపీ రాష్ట్ర శాఖకు, జనగామ జిల్లా కన్వీనర్ తోట హృతిక్‌సాయిలకు కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు నగర కార్యదర్శి దొంగరి వంశీ, అరవింద్, బాను, నవీన్, ఉదయ్, నరేష్ తదితరులు అభినందనలు తెలిపారు.

## విశ్వహిందూపరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో శౌర్యదివాస్

*జనగామ టౌన్, డిసెంబరు 13 (ప్రభాతవార్త) :* జనగామ జిల్లాకేంద్రంలో విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ జనగామ జిల్లా శాఖల ఆధ్వర్యంలో బుధవారం శౌర్యదివాస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు మంచాల రవీందర్, పట్టణ అధ్యక్షులు గుణిగంటి రామకృష్ణ హాజరై మాట్లాడుతూ మంగోలియా దేశానికి చెందిన బాబర్ శ్రీరాముడి దేవాలయాన్ని అక్రమంగా కూల్చివేసి ఆ కట్టడంలోనే మసీదును నిర్మించడం జరిగిందని, దీనిని నిరసిస్తూ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తు హిందువుల్లో చైతన్యం తీసుకవచ్చి కూల్చివేసినప్పటి నుంచి క్రీ.శ.464సంవత్సరాల తరువాత 1992సంవత్సరం దేవదాన ఏకాదశి అనగా కురుక్షేత్ర సంగ్రామం జరిగిన మొదటి రోజు, గీతాజయంతి రోజున భారతదేశం నలువైపులా నుంచి విచ్చేసినటువంటి కరసేవకులు అనేక నిర్బంధాలను ఎదుర్కొని మసీదును కూల్చివేసిన రోజునే శౌర్యదివాస్‌గా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మచ్చబాలనారాయణ, జిల్లా కోశాధికారి రంగా నర్సింహారావు, ప్రచార కమిటీ కన్వీనర్ గుజ్జుల కుమారస్వామి, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## దేవరుప్పుల పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీచేసిన డీసీపీ

*దేవరుప్పుల, డిసెంబరు 13 (ప్రభాతవార్త) :*




దేవరుప్పుల మండల పోలీస్‌స్టేషన్‌ను బుధవారం సాయంత్రం డీసీపీ సీతారాం ఆకస్మికంగా తనిఖీచేశారు. స్థానిక ఎస్ఐ శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ స్టేషన్‌లోని రికార్డులను, పెండింగ్‌లో ఉన్న కేసుల యొక్క వివరాలను డీసీపీ సీతారాం అడిగి తెలుసుకున్నారని, పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదులను పరిశీలించి ప్రజలకు న్యాయంచేసి ప్రజలకు పోలీసు వ్యవస్థపై పూర్తి నమ్మకం కలిగేలా కృషిచేయాలని తెలిపారన్నారు. స్థానిక సిబ్బంది శ్రీనివాస్, యాకూబ్, అశోక్, యాకేష్ పాల్గొన్నారు.

## పాదయాత్రగా భద్రాచలం చేరనున్న శ్రీరామభక్తులు

*తరిగొప్పుల, డిసెంబరు 13 (ప్రభాతవార్త) :* శ్రీవైకుంఠ ఏకాదశి సందర్భంగా సంగారెడ్డి జిల్లా దెగుల్ వాడి గ్రామ శ్రీరామ సేవాసమితి భక్తస్వాములు పాదయాత్ర దీక్షతో బుధవారం మండలకేంద్రానికి చేరుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ లోక కళ్యాణార్థం శ్రీసీతారామచంద్రస్వామి కరుణ కటాక్షాలు అందరిపై ఎళ్లవేళలా ఉండేందుకు పాదయాత్రగా బయలుదేరడం జరిగిందని, రాబోయే వైకుంఠ ఏకాదశికి భద్రాచలం చేరుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో అంబదాస్, మోహన్‌రెడ్డి, సంగయ్యస్వామి, శ్రీనివాస్, నరసింహులు, భూమారెడ్డి, జ్ఞానేశ్వర్‌రెడ్డి, శివరాజ్‌స్వామి, రాజిరెడ్డి, పెట్టన్న, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## జడ్పీచైర్మన్‌కు నివాళులర్పించిన మాజీమంత్రి ఎర్రబెల్లి

*చిల్పూర్, డిసెంబరు 13 (ప్రభాతవార్త) :*



బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు, జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి ఇటీవల మృతిచెందగా బుధవారం వారి స్వగ్రామమైన రాజవరం గ్రామంలో ఏర్పాటుచేసిన సంతాపసభకు మాజీ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కడియం శ్రీహరితోపాటు కలిసి సంపత్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ క్రిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత

*తరిగొప్పుల, డిసెంబరు 13 (ప్రభాతవార్త) :*



మండలకేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న దుర్గమ్మ ఆలయ నిర్మాణానికి తరిగొప్పుల గ్రామ కుమ్మర సంఘం తరుపున రూ.40వేలు విరాళాన్ని ఆలయ కమిటీ బాధ్యులు ఎంపీటీసీ అర్జుల మధుసూదన్‌రెడ్డికి బుధవారం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎదునూరి ఎల్లయ్య, భూమయ్య, కర్తాకర్, సంపత్, వేణు, ఇద్దగిరి చంద్రయ్య, బాలయ్య, అంజయ్య, వంగపల్లి కిష్టయ్య, కొన్నెరాజు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక

*దేవరుప్పుల, డిసెంబరు 13 (ప్రభాతవార్త) :*



దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్దికృష్ణ మూర్తి గౌడ్ ఆధ్వర్యంలో దేవరుప్పుల మండలం మాధాపురం గ్రామంలో నూతన కాంగ్రెస్ పార్టీ కమిటీని ఎన్నుకున్న ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నూతన గ్రామశాఖ అధ్యక్షుడిగా శ్రీమంతోజు శ్రీనివాస్‌చారి, ఉపాధ్యక్షులుగా మొటిక ఐలయ్య, చిలుకాని యాకయ్య, కార్యదర్శిగా గుర్రం అంజయ్య, సహాయ కార్యదర్శిగా కొంగరి గిరి, కోశాధికారిగా గుర్రం రామచంద్రు, సలహాదారులుగా బుచ్చయ్య, యాకయ్య, మల్లయ్య, రతన్, భిక్షపతి ఎన్నికయ్యారు. ఎస్టీసెల్ అధ్యక్షుడు భూక్య సజ్జన్, బీసీసెల్ అధ్యక్షులు కాడబోయిన గణేష్, నాయకులు మాసంపల్లి మహేందర్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే యశస్వినిరెడ్డికి అభినందనలు తెలిపిన తీన్మార్ మల్లన్న టీం

*పాలకుర్తి, డిసెంబరు 13 (ప్రభాతవార్త) :*



పాలకుర్తి మండలకేంద్రం తొర్రూరు కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేగా గెలుపొందిన మామిడాల యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలను తీన్మార్ మల్లన్న టీంకు జనగామ జిల్లా అధ్యక్షుడు మంద దిలీప్‌తోపాటు వివిధ మండలాలకు అధ్యక్షులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛాన్ని అందచేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో పాలకుర్తి మండల అధ్యక్షులు కాసోజు బ్రహ్మచారి, రాయపర్తి మండల అధ్యక్షుడు గాడిపెల్లి యాకన్న, టీం సభ్యులు శాగ గిరి, నీరటి సాగర్, లకావత్ విజయ్, కొదగాని అనిల్ పాల్గొన్నారు.

## ఇంటి, నల్లా పన్నులు ప్రజలు చెల్లించాలి

### - ఎంపీడీవో రఘురామకృష్ణ

*బచ్చన్నపేట, డిసెంబరు 13 (ప్రభాతవార్త) :* మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు గ్రామపంచాయతీకి చెల్లించాల్సిన ఇంటి, నల్లాపన్నులు సకాలంలో చెల్లించాలని ఎంపీడీవో రఘురామకృష్ణ కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ 2023-24ఏడాదికి సంబంధించిన పన్నులు చెల్లించి గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. పన్నుల వసూళ్లకు వచ్చే సిబ్బందికి ప్రజలు సహకారం అందించి పన్నులు కట్టాలన్నారు. పన్నులు చెల్లిస్తేనే గ్రామంలో తాగునీటి వసతి మెరుగుకు చర్యలు, వీధిదీపాల నిర్వహణ, అదనపు సిబ్బందికి వేతనాలు వంటి సమస్యలు పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ నెలాఖరు లోపు ప్రతీ గ్రామ పంచాయతీలో వందశాతం పన్నులు వసూలు కావాలని అన్నారు. వసూళ్లపై ప్రతీ రోజు జిల్లా పంచాయతీ అధికారితోపర్యవేక్షణ ఉంటుందన్నారు. కావున ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు చెల్లించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు, కారోబార్లు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు అమలుచేయాలి

### -బీజేపీ మండల అధ్యక్షులు సద్దిసోమిరెడ్డి

*బచ్చన్నపేట, డిసెంబరు 13 (ప్రభాతవార్త) :* ఎన్నికల ముందు కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీలు ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని బీజేపీ మండల అధ్యక్షులు సద్దిసోమిరెడ్డి డిమాండ్‌చేశారు. బుధవారం ఆయన పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ముందుండాలన్నారు. రైతుబంధు పథకం కింద రైతులకు పెట్టుబడి అందచేయాలన్నారు. అదేవిధంగా రూ.2లక్షల రుణమాఫీకి కసరత్తు చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ప్రజలకు మేలు జరుగుతుందనే నమ్మకంతో గెలిపించారని, ఆ నమ్మకాన్ని వమ్ముచేయకుండా హామీలు అమలు చేయాలన్నారు. గ్యాస్‌బండ రూ.500లకే అందిస్తామని చెప్పడంతో మహిళలంతా ఎదురుచూస్తున్నారని అన్నారు. అదేవిధంగా ప్రతీ మహిళకు మహాలక్ష్మీ పథకం కింద నెలకు రూ.2500 అందిస్తామని ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని సూచించారు. ఆయన వెంట మండల కార్యదర్శి జుకంటి గణేష్, నర్సింహులు, మహేష్, సీతారామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ

**నర్సంపేట డిసెంబర్ 13ప్రభాతవార్త**

27వ మహా అన్నధానంలో జన్మదినంలో బాగంగా బుధవారం స్థానిక నర్సంపేట మండలం నందు శ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో ఆలయ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్త ఆద్వర్యంలో 23న మండల పూజ మహోత్సవంలో 27వ మహాఅన్నధాన కార్యక్రమంలో ధాతలుగా వేములపల్లి సంతోష కుమార్ మాధవి దంపతుల కుమార్తే శ్రీమాత జన్మదినం గురిజాల అయ్యప్ప స్వాముల బృంధం యాదగిరి గురుస్వామీ పాలడుగుల పూర్ణచందర్, శ్రీలత జన్మదినం, పుల్లూరి చిన్నరవికవిత, జంగాల రవికుమార్ శోభారాణి కొత్తగూడ వాస్తయ్యులు, కోడి యాదగిరిసుజాత, దిడ్డి రాజుసరిత, కంచు రవిమంజూల దంపతుల కుమార్తే శేశిపుత్రిం జన్మదినం, తక్కలపెల్లి రవిందర్‌రావు మౌనిక, మాటేటి వేణుమాధవి దంపతుల కుమార్తే తేజశ్వని వివాహం కోరికమేరకు రమాదేవి సమ్మారావు, అనుమయ్య అశోక్ రాణిలు చైర్మన్ చేతుల మీదుగా నూతన వస్త్రాలు స్వీకరించి స్వామి వారికి ప్రసాదాలు ఆరగించగా మాల దల భక్తులకు నైవేద్యం అన్నధానంగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ గ్రామ గ్రామాన మాలదల స్వాములు నర్సంపేట శ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయం 24వ వార్షి కోత్సవ సంధర్భంగా ఆలయంలో 12 సంవత్సరాలకు ఒక్క సారి వచ్చే మహాకల్షాభిశేకం ఆలయ శిఖరంపై ప్రతీ భక్తులు దంపతులుగా కుటుంబ



సమేతంగా అభిశేకం చేసి గొప్ప అదృష్టాన్ని రెండోసారిగా అయ్యప్ప భక్తులందరికి కల్పించి నందుకు ప్రతి భక్తుడు రూ 1200 ఆలయ రుసుముగా స్వీకరించి డిసెంబర్ 26 నుండి 29 వరకు జరిగే మహాకల్షాభిశేకంలో మన ఊరు బోడ్రాయి పండుగలాగా అఖండ వైభవంగా అలయానికి చేరుకోవాలని పిలుపునిచ్చారు.

# ఘనంగా ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం

**నర్సంపేట డిసెంబర్ 13 ప్రభాతవార్త**

పట్టనం లోని బాలజీ బాలికల కళాశాల ప్రిన్సీపాల్ రామ్‌రాజ్ అధ్యక్షతన ప్రతిభ స్వచ్చంద సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ మానవ హక్కుల వారోత్సవాల సందర్భంగా మానవ హక్కులపై సదస్సు బుధవారం జరిగింది. ఈ కార్యమ్రంలో ప్రతిభ సంస్థ అధ్యక్షుడు గిరగాని సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ 1948 కి పూర్వం ఉన్న ప్రపంచంలోని మానవుల దర్భరజీవితాలను మార్చుడానికి ఐక్యరాజ్యసమితి 1948 డిసెంబర్ 10 న 30 మానవ హక్కులను మానవుందరికి కిల్పించడం జరిగిందన్నారు. వాటిలో ముఖ్యమెనవి రాజకీయాలకు అతీతంగా, కుల, మత, జాతి,




లింగ బేదం లేకుండా ఏవిధమూన వివక్షకు గురికాకుండా ఉండే హక్కు, చిత్రహింసలు కృరత్వం నుండి రక్షణ పొందే హక్కు, వెట్టి చాకిరి బానిసత్వం నుండి రక్షణ పొందే హక్కు, సరిఅయిన కారణంలేకుండా ఏమానవున్ని నిర్భందించకుండా ఉండే హక్కు, స్వేచ్చగా స్వదేశంలో లేదా విదేశాలలో పర్యటించే హక్కు, జీవించే హక్కు, సాంస్కృతిక విద్యావిషయక హక్కు, న్యాయం పొందే హక్కు, ఆస్థి హక్కు మొదలగునణవి అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వయం కృషి సంస్థ అధ్యక్షులు బెజ్జంకి ప్రభాకర్, చాయ సంస్థ అధ్యక్షులు కోట డేవిడ్, స్వేచ్చా శ్రీ సంస్థ అధ్యక్షురాలు మైసా వసంత, ఉపాధ్యాయులతో నాటు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ను కలిసిన కాంగ్రెస్ నేతలు

**రామడుగు ప్రభాతవార్త:**



శాసనసభ్యుడిగా ఎన్నికైన మేడిపల్లి సత్యంను బుధవారం క్యాంపు కార్యాలయంలో మండల కాంగ్రెస్ నేతలు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలి పారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్, కాడే శంకర్, ఎంపిటిసి సభ్యులు జవ్వాజి హరీష్, గ్రామశాఖ అద్యక్షులు కర్ణ శ్రీను, ఆసీఫ్, మండల ఎస్సీ సెల్ అద్యక్షులు జక్కుల బాబు, మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జవ్వాజి అజయ్, నీలం లక్ష్మణ్, చంద్రయ్య, అనిల్, శేఖర్, మల్లేశం, సుధాకర్, విజయ్ గాదం మాణిక్యం, బిరెడ్డి సంతతోష్ రెడ్డి, శేఖర్, కాంతయ్య, సల్లవుద్దిన్, సత్యం, తదితరులు పాల్గోన్నారు.

# నిరవదిక సమ్మెలో పోస్టాఫీస్ సిబ్బంది

**చొప్పదండి ప్రభాతవార్త:**

అపరిష్కృత సమస్యల సాదనకోసం అఖిలభారత నిరవదిక సమ్మెకు పిలుపునివ్వడంతో చొప్పదండిలోని గ్రామీణ తపాల ఉద్యోగులు నిరవదిక సమ్మెలో పాల్గొన్నారు. ఈ మేరకు ఎన్ఎఫ్‌పిఇ చొప్పదండి సబ్ ఆఫీస్‌లో పనిచేస్తున్న 15 గ్రామీణ పోస్టాఫీస్ కార్యాలయాలు, సబ్ కార్యాలయాల జిడిఎస్ ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. 2016లో కేంద్ర ప్రభుత్వం నియమించిన కమలేష్ చంద్ర కమిటి సిపారసులు అమలు చేయాలని పనికి తగ్గ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తపాల సేవలో బాగంగా ఉత్తరాల బట్వాడా నగదు డిపాజిట్లు ఆసరా పించన్లు ఐపిపి సేవలు నగదు విత్‌డ్రాలు తదితర సేవలు నిలిపివేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోస్టాఫీస్ సిబ్బంది దొంత లక్ష్మణ్, కొడూరి రాజశేఖర్, దామేర రోహిత్ రెడ్డి, బీమానాథుని సుధాకర్, మహేశ్వరచారి, రాజకుమార్, గాజుల సుదీష్ణ, లావణ్య, శైలజ, వంశీ, లవన్‌కుమార్, తిరుపతి తదితరులు పాల్గోన్నారు.




# నర్సంపేట వార్త

## అయ్యప్ప ఆలయ అభివృద్ధికి విరాళం

**చొప్పదండి ప్రభాతవార్త:**



చొప్పదండి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర అయ్యప్ప ఆలయ అభివృద్ధికి మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామానికి చెందిన ముల మణిశంకర్ రెడ్డి విరాళం అందించి భక్తిని చాటుకున్నారు. ఈ మేరకు ఆలయ కమిటి చైర్మెన్ బొడిగె వెంకటేష్ గౌడ్‌కు 5016 రూపాయల నగదును అందించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు చేపూరి సత్యనారాయణ గౌడ్, ఉసికే రాజశేఖర్ రెడ్డి, పూసాల సతీష్, ఎన్నం మునిందర్, మునిగాల సుధాకర్ గౌడ్, మేడి మల్లేశం గౌడ్, మాచర్ల శ్రీనివాస్, పలువురు భక్తులు పాల్గొన్నారు.

## నర్సరీ ప్రతిపాదన రద్దు చేయాలని వినతి

**చొప్పదండి ప్రభాతవార్త:**



మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలో వేణుగోపాల స్వామి గుడిముందు స్థలంలో నర్సరీ పెంచేందుకు ప్రతిపాదనలు అధికారులు చేశారని వాటిని తక్షణమే రద్దు చేయాలని ఎంపిటిసి బత్తుల లక్ష్మినారాయణ, మాజీ సర్పంచ్ ముష్కె వెంకట్‌రెడ్డి, పలువురు గ్రామస్తులు ఎంపిడిఒకు వినతి పత్రం అందజేశారు. వేణుగోపాల స్వామి ఆలయం ముందు ప్రతి సంవత్సరం గ్రామస్తులు స్వామి వారి కళ్యాణం, శ్రీరామనవమి, బతుకమ్మ ఉత్సవాలను నిర్వహిస్తుంటారని నర్సరీ ఆ ప్రదేశంలో ఏర్పాటు చేస్తే గ్రామస్తులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతాయని అన్నారు. తక్షణమే ఈ ప్రతిపాదనను రద్దు చేయాలని కోరారు.

## మంత్రి పొన్నం గద బహుకరించిన పద్మాకర్ రెడ్డి

**చొప్పదండి ప్రభాతవార్త:**

రాష్ట్ర రోడ్డు రవాణ బిసి సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ మంత్రి హోదాలో తొలిసారి కరీంనగర్ నగరంకు చేరుకోవడంతో కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిదానంలో పూజలు నిర్వహించిన గదను కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి జిల్లా బిసి సెల్ చైర్మెన్ పులి ఆంజనేయులు గౌడ్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామిడి రాజిరెడ్డి బహుకరించారు. పొన్నం హయంలో రాష్ట్ర అభివృద్ధి సుసాద్యం అవుతుందని వారి ఆశాబావాన్ని వ్యక్తం చేశారు.






భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# హెల్త్ వెల్ నెస్ సెంటర్‌ను తనిఖీ చేసిన డిఎంఅండ్‌హెచ్‌ఓ



**మహాముత్తారం, డిసెంబర్13, ప్రభాతవార్త**

మహాముత్తారం మండలంలోని హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌ను బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మదుసూదన్ ఆకస్మీక తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించిన అనంతరం గ్రామాల్లో ప్రజలకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అన్వేషిని, డాక్టర్ భానుకుమార్, డాక్టర్ సందీప్, డిపిఓ చిరంజీవీ, మదుబాబు తదితరులు పాల్గోన్నారు.

# కాటారం టీఎన్‌జీవో నూతన కమిటీ ఎన్నిక



**కాటారం, డిసెంబర్13, ప్రభాతవార్త**

కాటారం యూనిట్ టీఎన్‌జీవో నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా అద్యక్షుడు బూరుగు రవికుమార్ ఆద్వర్యంలో ఎన్నుకున్నారు. కాటారం రైతు వేదిక ప్రాంగణంలో నిర్వహించిన నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమంకు కాటారం, మహాముత్తారం, మల్హార్ మండలాలకు చెందిన టీఎన్‌జీఓ ప్రతినిధులు హాజరయ్యారు. అద్యక్షులుగా బోజ్జం వీర, జనరల్ సెక్రటరీగా బొడ్డు సతీష్, కోశాధికారిగా దుర్గాప్రసాద్, వైస్ ప్రసిడెంట్‌గా పాగే లక్ష్మి, జాయింట్ సెక్రటరీగా రాజశేఖర్, జి సరిత, ఆర్గనైజింగ్ సెక్రటరీగా రాజు, ఈసీ మెంబర్‌లుగా కోటి, రవీందర్, దివ్యజ్యోతి ఎన్నికైనట్లు జిల్లా అద్యక్షుడు బూరుగు రవికుమార్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దశరధరామారావు తదితరులు పాల్గోన్నారు.

# మృతుడికి నివాళులర్పించిన దివ్యాంగ సంఘం

**పాలకుర్తి, డిసెంబరు 13 ప్రభాతవార్త :**
పాలకుర్తి మండలం లక్ష్మీనారాయణపురం గ్రామానికిచెందిన మద్దికుంట్ల చంద్రయ్య మృతిచెందగా ఆయన పార్థివ దేహానికి పూలమాలలతో దయన్న దివ్యాంగుల సేవాసమితి జనగామ జిల్లా కమిటీ నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో దయన్న దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు రావుల సత్యనారాయణ, జిల్లా నాయకుడు దిండిగాల వెంకన్న, నియోజకవర్గ అధ్యక్షుడు షీల అంజయ్య, ప్రధాన కార్యదర్శి మంద ఎల్లయ్య, ఉపాధ్యక్షుడు గుగులోతు శ్రీనివాస్, మండల అధనయక్షుడు మద్దికుంట్ల స్వామి, ఉపాధ్యక్షుడు గుమ్మడిరాజుల మధు, సోషల్‌మీడియా ఇన్‌చార్జి జిలుకర శ్రీనివాస్, నాయకులు గాదరి శోభ, శివరాత్రి వెంకటేష్, స్వర్ణ, భీరెల్లి నర్సయ్య, కొంగరి భిక్షపతి, పి.రిషికుమార్, పులుగుజ్జ సుధాకర్, కవిత, ఎడమ శివరామకృష్ణ వర్మ, షేక్ మౌలాభి, వీహెచ్‌పీఎస్ నాయకులు గాదరి యాదయ్య, బొంకూరి ఉప్పలయ్య పాల్గొన్నారు.

# బిఎంఎస్‌ను ఆదరించి గెలిపించాలి

**భూపాలపల్లి, డిసెంబర్13, ప్రభాతవార్త**

సింగరేణి కార్మికుల సమస్యల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న బీఎంఎస్‌ను ఈనెల 27న జరిగే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలిపించాలని బీఎంఎస్ భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్ అన్నారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 1వ గని ఆవరణలో బుధవారం నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. సింగరేణి కార్మికులకు సంబందించిన అనేక డిమాండ్లను మెనిఫేస్టోలో చేర్చటం జరిగిందని, ప్రధానంగా కార్మికులు ఎదుర్కోంటున్న ఆదాయపు పన్నును సింగరేణి సంస్ధ ద్వారా రియంబర్స్‌మెంట్ ఇప్పిస్తామని కేంద్ర మంత్రి ఇప్పటికే ప్రకటించటం జరిగిందని అన్నారు. బిఎంఎస్ పోరాట ఫలితంగా స్పందించిన కేంద్ర ప్రభుత్వం విషయంలో ఈ నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. సింగరేణి కార్మికుల శ్రమతో వస్తున్న ఆదాయం నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు 5 వేల కోట్లు రాయల్టి రూపంలో చెల్లించటం జరుగుతుందని, అందులో నుండి 600 కోట్లు ఆదాయపు పన్ను రియంబర్స్‌మెంట్ చెల్లించటం జరుగుతుందని అన్నారు. ఇప్పటి వరకు పాలక ప్రభుత్వాలు రియంబర్స్‌మెంట్‌ను ఎందుకు చేయించలేక పోయారని ప్రశ్నించారు. సాధ్యపడే డిమాండ్‌ను పరిష్కరించటంలో ఎందుకు పట్టించుకోవటం లేదని అన్నారు. ప్రవేటీకరణ విషయంలో ఇప్పటి వరకు గుర్తింపు అధికారంలో కొనసాగిన ఏఐటియుసి, ఐఎన్‌టియుసి,



టీబీజీకేఎస్‌లు మొసలి కన్నీరు కార్చుతున్నారని అన్నారు. కమ్యూనిస్టు పార్టీల మద్దతుతో ఉన్న యూపిఏ ప్రభుత్వం 218 బొగ్గు బ్లాకులను ప్రవేట్ పరం చేశారని, అప్పుడు 1లక్ష 86 వేల కోట్ల కుంబకోణం జరిగిందని ఆరోపించారు. రాజకీయ కారణాలతో సింగరేణి బ్రష్టుపట్టించిన రాజకీయ పార్టీ నాయకులు, కార్మిక సంఘాల నాయకులకు ఈ సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని కార్మికులను ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో నాయకులు వి సుజేందర్, ఓరం లక్ష్మణ్, రేణుకుంట్ల మల్లేష్, రాసకట్ల నర్సింగరావు, ఈర్ల సదానందం, అటుకుల రాజిరెడ్డి, కటకం శ్రీనివాస్, పాండ్రాల మల్లేష్, కొత్తూరి మల్లేష్, డి సమ్మయ్య, భాస్కర్, అల్లం శ్రీనివాస్, పని రమేష్, గట్ల మల్లారెడ్డి తదితరులు పాల్గోన్నారు.

# ఏఐటియుసి ద్వారానే కార్మికుల హక్కులకు రక్షణ




**భూపాలపల్లి, డిసెంబర్13, ప్రభాతవార్త**

ఏఐటియుసి ద్వారానే కార్మికుల హక్కులకు రక్షణ ఉంటుందని, సింగరేణి కార్మికుల భవిష్యత్ కోసం ఈనెల 27న జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటియుసిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ కార్మికులను కోరారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 1వ గనిలో ఫిట్ సెక్రటరీ మాటేటీ శ్రీనివాస్ అద్యక్షతన బుధవారం గేట్‌మీటింగ్ నిర్వహించగా కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. గత 80 ఏళ్ల చరిత్ర కలిగిన సింగరేణిలో కార్మికుల హక్కులను సాధించిన ఘనత కేవలం ఏఐటయుసికే దక్కుతుందని అన్నారు. సింగరేణిలో లాభాల వాటా, దీపావళీ భోనస్ వంటి అనేక హక్కులను పోరాడి సాధించటం జరిగిందని వెల్లడించారు. గత 10 ఏళ్ల కాలంలో టీబీజీకేఎస్ గుర్తింపు సంఘంగా కొనసాగి ఎటువంటి హక్కులను సాదించలేక పోయిందని అన్నారు. ఏఐటియుసి గెలుపు సింగరేణి భవిష్యత్‌కు అవసరమని, గత పది సంవత్సరాలుగా టీబీజీకేఎస్ కార్మికుల హక్కులను కాలరాసిందని, కార్మికుల సమస్యలను గాలికి వదిలేసి ప్రభుత్వం పేరు చెప్పుకోని మెడికల్ దందాలు, పైరవీలకు మాత్రమే పరిమితం అయిందని అన్నారు. యాజమాన్యం పంచనచేరి కార్మికుల సమస్యలను పట్టించుకోలేదని, యూనియన్ నాయకులు తమ స్వార్ధ ప్రయోజనాలను యాజమాన్యంకు తాకట్టు పెట్టారని విమర్శించారు. టీబీజీకేఎస్‌కు చెందిన నాయకులు ఇటివల అధికారంలోకి వచ్చిన కాంగ్రేస్ అనుబంద సంఘంలో చేరి పైరవీలు చేసుకోచ్చనే నేపంతో ఆ యూనియన్‌లో చేరుతున్నారని అన్నారు. కార్మికుల పక్షాన నిరంతరం పోరాట కార్యక్రమాలు చేపడుతున్న ఏఐటియుసి చుక్క గుర్తుకు ఈనెల 27న జరిగే ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్, నాయకులు విజేందర్, మాతంగి రాంచందర్, గంగవరపు శ్రీనివాస్, రాజ్‌మహ్మద్, చంద్రమౌళి, కృష్ణమూర్తి, రాజన్న, కుదుదుల వెంకటేష్, రాజ్‌మహ్మద్, ఐలయ్య, హైమద్, సాంబశివరావు, చిప్ప నర్సయ్య, కోమురయ్య, తదితరులు పాల్గోన్నారు.

# ఘనంగా అయ్యప్ప పడిపూజ కార్యక్రమం

**భూపాలపల్లి, డిసెంబర్13, ప్రభాతవార్త**

భూపాలపల్లి పట్టణంలోని శ్రీశ్రీశ్రీ చతుర్రూప అయ్యప్పస్వామి ఆలయంలో బుధవారం పడిపూజ కార్యక్రమం అత్యంత కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు క్రిష్ణమాచారి ఆద్వర్యంలో ఆలయంలో బోయిన వెంకటస్వామి గురుస్వామి 18వ పడి సందర్భంగా పడిపూజ కార్యక్రమంను నిర్వహించారు. ఆలయంను అత్యంత వైభవంగా తీర్చిదిద్దగా ఆలయంలో బుధవారం అయ్యప్పస్వామికి అభిషేకం నిర్వహించి పడి పూజ కార్యక్రమంను వందలాది మంది భక్తుల సమక్షంలో నిర్వహించారు. అనంతరం ఆలయం ఆవరణలో హాజరైన భక్తులకు అన్నదానం చేశారు.



# కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడిని పరామర్శించిన పెద్ది



**దేవరుప్పుల, డిసెంబరు 13 ప్రభాతవార్త :**
దేవరుప్పుల మండలంలోని పెద్దమడూరు గ్రామానికిచెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పానుగంటి యాదగిరి తల్లి పానుగంటి కొండమ్మ బుధవారం మరణించగా విషయం తెలుసుకున్న మండలపార్టీ అధ్యక్షుడు పెద్దికృష్ణమూర్తి గౌడ్, పార్టీసీనియర్ నాయకుడు రుద్రోజు భాస్కరాచారి గ్రామపార్టీ అధ్యక్షుడు రుద్రోజు పురుషోత్తం చారితో కలిసి కొండమ్మ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు.

అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బాధితుని కుటుంబానికి అన్నివిధాలుగా అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ బోనగిరి నరసింహా, పార్టీసీనియర్ నాయకులు కన్న యాదగిరి, మునుగొండ పరుశరాములు, మానుపాటి బుగ్గయ్య, పానుగంటి యాదయ్య, పానుగంటి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవుల నుండి నామినేషన్ల స్వీకరణ

మహబూబాబాద్, డిసెంబర్13, ప్రభాతవార్త
తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ ఫైనాన్స్ కార్పోరేషన్ ఉత్తమ సేవ, ప్రతిభ కనబర్చిన సంస్థల నుండి నామినేషన్లు స్వీకరిస్తున్నామని ఈనెల15న చివరి తేదీ అని జిల్లా మైనార్టీల సంక్షేమ శాఖ అధికారి బి.శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని జరుపబోయే సంబరాల్లో భాగంగా వివిధ రంగాలైన సామాజికరంగం, విద్యా, వైద్యం, సాహిత్యం, కళారంగం, క్రీడారంగాలలో ఉత్తమ సేవ, ప్రతిభ కనబర్చిన వారిని సత్కరించనున్నట్లు ఆయన తెలిపారు. అర్హులైన వారందరు ఈ నెల 15లోగా దరఖాస్తు చేసుకోవాలని పూర్తి వివరాలకు 9885983942, 040-23391066 నెంబర్లను సంప్రదించాలన్నారు.

## కలెక్టర్‌ను కలసిన ఎమ్మెల్యే మురళీనాయక్

మహబూబాబాద్, డిసెంబర్13, ప్రభాతవార్త
ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలుపొందిన డాక్టర్ భూక్య మురళీనాయక్ బుధవారం జిల్లా కలెక్టర్ శశాంకను కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపారు.

## సిపిఎస్‌ను రద్దు చేయాలి



మహబూబాబాద్, డిసెంబర్13, ప్రభాతవార్త
ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చిన విధంగా సిపిఎస్‌ను రద్దుచేసి జీవో 317బాధిత ఉద్యోగులకు న్యాయం చేయాలని టిపిఆర్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్‌గౌడ్‌ముదిరాజ్ అన్నారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే మురళీనాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్ర సంఘం ఆదేశాల మేరకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చిన హామీలను అమలు చేస్తేనే ప్రభుత్వంపై నమ్మకం ఏర్పడుతుందన్నారు. ఇది ఉద్యోగుల పక్షాన ఉన్న ప్రభుత్వమన్నారు. అనంతరం ఎమ్మెల్యే మురళీనాయక్ స్పందిస్తూ సిపిఎస్ రద్దు అంశం, 317జీవో అంశం మేనిఫెస్టోలో ఉన్నందున రేపు జరుగబోయే సమావేశంలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించేలా కృషిచేస్తానని తెలుపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు మైస శ్రీనివాస్, సంపత్, శివప్రసాద్, సత్యనారాయణ, సాదిక్, కిరణ్, వెంకటరెడ్డి, రాజేందర్, విజయ్, రామకృష్ణ, సైదులు, రమేష్, శ్రీనివాస్, రామన్న, శ్రీధర్, నరేందర్, ప్రతిభ, మంజుల, మాధవి, మేనక, మౌనిక, విజయ్‌కుమార్, రాము, శ్రీశైలం, మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ వార్డుకౌన్సిలర్ భూక్య లక్ష్మి

మహబూబాబాద్, డిసెంబర్13, ప్రభాతవార్త
ఇటీవల జరిగిన ఎన్నికల్లో మహబూబాబాద్ నియోకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన డాక్టర్ భూక్య మురళీనాయక్ గెలుపొందగా బుధవారం మున్సిపాలిటికి చెందిన మాజీ వార్డు కౌన్సిలర్ భూక్య లక్ష్మి ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజుల్లో మానుకోటను బంగారుకోటగా మారుస్తారనే నమ్మకం మాకు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భవానినగర్ కాలనీకి చెందిన కాంగ్రెస్ మహిళా కార్యకర్తలు మంగమ్మ, రుక్మిణి, భవాని, ఈరి, జిజా, కాంతమ్మ, కౌసల్య, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.



## రెడ్యాల ఆశ్రమ పాఠశాల విద్యార్థికి రాష్ట్రస్థాయి బహుమతి



మహబూబాబాద్‌రూరల్, డిసెంబర్13, ప్రభాతవార్త
ఇటీవల మహారాష్ట్రలో నేషనల్ లెవల్‌లో జరిగిన స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో జరిగిన ఖోఖో క్రీడలో రెడ్యాలకు చెందిన ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి జె.పందు ప్రథమ బహుమతి సాదించాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయ బృందం, వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థి పందును అభినందించారు. భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాదించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు పేరు తీసుకరావాలని వారు అన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ



కురవి, డిసెంబర్13, ప్రభాతవార్త
మండలంలోని నల్లెల గ్రామంలో ఇటీవలే ప్రమాదాలకు గురై మరణించిన వారిని టిపిసిసి రాష్ట్ర ఆదివాసి గిరిజన వైస్‌చైర్మన్ మాలోతు నెహ్రూనాయక్ పరామర్శించి వారికి ఆర్థికసాయం చేశారు. కాంగ్రెస్‌పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఆయన వెంట జిల్లా నాయకులు భూపాల్‌సింగ్, శ్యామల శ్రీనివాస్, అఖిల్, వెంకన్న, గుగులోతు నవీన్, అజ్మీర తరుణ్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు తమహక్కులను సద్వినియోగం చేసుకోవాలి

గార్ల, డిసెంబర్13 ప్రభాతవార్త:
బాలికలు తమహక్కుల గూర్చి తెలుసుకొని ఆహక్కులను అందరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్టు నలమాస అరుణ అన్నారు. జిల్లా మహిళా సాధికారత కేంద్రంలో ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో ప్రత్యేక అధికారిణి ఉషారాణి అధ్యక్షతన బేటి బచావో బేటి పడావో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతు సమాజంలో అమ్మాయిలను, అబ్బాయిలతో సమానంగా చూడాలని, బాలికలు నిత్యం పోషకాహారం తీసుకొని భవిష్యత్‌లో ఆరోగ్యంగా గొప్పగా ఎదగాలని సూచించారు. సమాజంలో ఎక్కడికి వెళ్ళినా ఆత్మస్థైర్యంతో మనోధైర్యంగా ముందుకు సాగాలని, కొత్తవారితో, ఆన్‌లైన్‌లో వచ్చే మెసేజ్‌ల పట్ల చాల జాగ్రత్తగా ఉండాలని పిల్లల అక్రమ రవాణ తదితర విషయాల పట్ల అవగాహన కల్పించారు. బాలికలు ఆపదలో ఉన్నా, ఆపద పొంచిఉన్నా హెల్ప్‌లైన్ నంబర్లు 1098, 181, 100, 1930 లకు కాల్‌చేయాలని సూచించారు. అనంతరం స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా బాలికలకు బాల్య వివాహాలు, భ్రూణహత్యలు, లైంగిక వేదింపులు విషయాలపై వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగింది. ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారిణి ఉషారాణి, చైల్డ్‌లైన్ కో ఆర్డినేటర్ వెంకటేష్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సంపూర్ణ, చైల్డ్‌లైన్ టీం సరోజ, మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది సంధ్యారాణి, రాకేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీలు, సిబ్బంది, పాల్గొన్నారు.




## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## క్యాంపు కార్యాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### గుగులోతు పార్వతిరమేష్‌నాయక్



మరిపెడ, డిసెంబర్13, ప్రభాతవార్త
మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని బి.ఎస్.పి డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జ్ గుగులోతు పార్వతిరమేష్‌నాయక్ అన్నారు. బుధవారం మున్సిపాలిటి కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని బిఎస్పి పార్టీ ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుమారు ఐదుకోట్ల రూపాయల ప్రభుత్వ ధనాన్ని వెచ్చించి నిర్మించి పాలకులు గాలికి వదిలేశారన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఉపయోగంలోకి తేవాలని కోరారు. గత పాలకులు ప్రభుత్వ ధనాన్ని వృధా చేశారని డోర్నకల్ ఎమ్మెల్యేగా నూతనంగా ఎన్నికైన డాక్టర్ రామచంద్రునాయక్ స్పందించి క్యాంపు కార్యాలయాన్ని ఉపయోగంలోకి తేవాలని తెలిపారు. వారి వెంట బిఎస్పి జిల్లా ఈసిమెంబర్ శ్రీను, ఎడ్ల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కురవిలో మహాపడిపూజ



కురవి, డిసెంబర్13, ప్రభాతవార్త
మండలకేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ స్కూల్లో బుధవారం అయ్యప్ప మహాపడిపూజ ఆలయ పండితుడు నంబూద్రి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వామివారి పడిపూజ అనంతరం వేదక్తంగా అగ్నిగుండాల కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం స్వాములకు తీర్థప్రసాదాలు అందజేశారు. పలువురు దాతల ఆధ్వర్యంలో భాగ్య నాగన్న, గజ్జల వీరన్న, మహేష్, పలువురు సీనియర్ అయ్యప్పస్వాముల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## సాయికృష్ణ కుటుంబాన్ని ఆదుకుంటాం

కురవి, డిసెంబర్13, ప్రభాతవార్త
మండలంలోని సుదనపల్లి గ్రామానికి చెందిన సాయికృష్ణ గత సంవత్సరం రోడ్డుప్రమాదంలో మరణించడం బాధాకరం అని డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. బుధవారం గ్రామంలో ఏర్పాటు చేసిన సాయికృష్ణ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఎవరు అధైర్యపడొద్దని అన్నారు. ఆయన వెంట నాయకులు బండి శ్రీనివాస్, వీరభద్రగౌడ్, సత్తనపల్లి గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

*తొర్రూరు,డిసెంబర్ 13,ప్రభాతవార్త*

కాంట్రాక్ట్,అవుట్సోరింగ్ ఉద్యోగులను వెంటనే ప్రభుత్వం పర్మినెంట్ చేసే చర య్యలు తీసుకోవాలని నేటి కాంగ్రెస్ భారత కార్మిక సంఘాల సమైక్య (ఐఎఫ్టియు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు.బుధవారం సిపిఐ (ఎంఎల్) ప్రజాపందా పార్టీ కార్యాలయంలో ఐఎఫ్టియు తొర్రూరు ఏరియా కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ఏరియా కమిటీ ఉపాధ్యక్షుడు రాయిశెట్టి రాజశేఖర్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హాజరైన రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాదిమంది కా ంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు చాలీచాలాని జీతాలతో అష్ట కష్టాలు అనుభవిస్తున్నారని అన్నారు.వారందరినీ పర్మినెంట్ చేయటానికి కావలసిన చర్యలకు నేటి నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ఉపక్రమించాలని కోరారు.ప్రధానంగా మున్సిపాలిటీ,గ్రామపంచాయతీ,కస్తూరిబా గాంధీ నాన్ టీచింగ్ సిబ్బంది,మోడల్ స్కూల్స్ హాస్టల్ సిబ్బందితో పాటుగా వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వెంటనే పర్మినెంట్ చేయాలని అన్నారు.హమాలి



అండ్ మిల్ ఆపరేటర్స్ కు ఉపాధి భద్రతతో కూడిన చట్టాన్ని తీసుకురావాలని కనీస వేతనం అమలయేటట్టు చర్యలు తీసుకోవాలని అన్నారు.స్కూల్ బస్సు,హైర్ బస్ డ్రైవర్స్,షాప్ వర్కర్స్,ఆటో,మోటార్,ట్రాక్టర్ డ్రైవర్స్ సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి భవన నిర్మాణ కారికి కార్మికుల మాదిరిగా ఆయా కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు.భవన నిర్మాణ కార్మికులకు ఇస్తున్న వివిధ రకాల ప్రోత్సాహక నిధులను రెట్టింపు చేయాలని రవి కోరారు.రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్ ప్రయాణాల వల్ల ఉపాధి కోల్పోతున్న లక్షలాది మంది ఆటో కార్మికులకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆయన కోరారు.కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ బహుళ జాతి కంపెనీలకు అనుకూలంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని కోరారు.అసంఘటిత కార్మికులకు సమగ్ర ఉపాధి భద్రతతో కూడిన చట్టం చేయాలని లేదంటే తెలంగాణలో గత ప్రభుత్వానికి పట్టిన గతే కేంద్రంలోని బిజెపికి పడుతుందని హెచ్చరించారు.ఐఎఫ్టియు తొర్రూరు ఏరియా కమిటీ కార్యదర్శి ఎండి షరీఫ్,కోశాధికారి,సేగ్గం వెంకన్న,కార్యవర్గ సభ్యులు బీసు సుధాకర్,గుండాల సోమ నరసయ్య,మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి శ్రీరామ్ పుల్లయ్య,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏర్పుల మహేందర్,గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పాడియా బీకు,బొమ్మరాబోయిన కుమార్,బీసు యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిటీసిలు మావైపే ఉన్నారు,మీ కుట్రలు పనిచేయవు : ఎంపిపి

*నెల్లికుదురు,డిసెంబర్ 13, ప్రభాతవార్త*

మండలంలోని వివిద గ్రామాల్లో గెలుపొందిన ఎంపిటీసిలు మేజారీటిగా బిఅర్ఎస్ వైపే ఉన్నారని,కానీ కాంగ్రేస్ వారు ఎంపిటీలు మారుతున్నట్లు,మారీ ప్రస్తుతం ఉన్న ఎంపిపిపై అవిశ్వాసం ప్రవేశపెట్టి నూతన ఎంపిపిని ఎన్నుకోబోతున్నట్లు చేస్తున్న అబద్దపు ప్రచారాలు మానుకోవాలని అలాంటి ఏది లేదని స్థానిక ఎంపిపి ఎర్రబెల్లి మాదవి నవీన్‌రావు,ఎంపిటీసి ఫోరం మండల అధ్యక్షులు బత్తిని అనీల్‌గౌడ్‌లు అన్నారు.బుధవారం ఈ మేరకు పలువురు ఎంపిటీసిలతో కలిసి మండల కేంద్రంలోని బిఅర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా బిఅర్ఎస్ పార్టీకి మండలంలో ఎంపిటీసిల విషయంలో మేజారీటీ సభ్యులున్నారని, మేజారిటీ సభ్యుల్లోనుండి కాంగ్రేస్ పార్టీలోకి



కొందరు ఎంపిటీసిలు మారుతున్నట్లు కాంగ్రేస్‌పార్టీ నాయకులు చేస్తున్న ప్రచారం అవాస్తవం అన్నారు.ఎంపిపి పదవికాలం ముగిసేంతవరకు ప్రస్తుతం ఉన్న బిఅర్ఎస్ ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు కోనసాగడం తద్యం అన్నారు.కాంగ్రేస్ వారు ఎన్ని కుట్రలు చేసినా వారి కుట్రలు ఫలించవని హెచ్చరించారు. నెల్లికుదురు ఎంపిటీసి వెన్నాకుల వాణిశ్రీనివాస్, నర్సింహులగూడెం ఎంపిటీసి వేశాల క్రిష్టయ్యలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ఎం నేరం చేశారని,శంకర్‌నాయక్‌కు ఓడించి శిక్షించారు : మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్

## ఆదైర్య పడోద్దు పార్టీ కార్యకర్తలకు అండగా నేనుంటా

*నెల్లికుదురు,డిసెంబర్ 13, ప్రభాతవార్త*

మానుకోట నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా కేసిఅర్ అశీస్సులతో అభివృద్ది చేశానని,నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉండి ప్రజాసేవా చేశానని,ఇవన్నీ చేసినా నియోజక ప్రజలారా నేను మీకు గుర్తుకు రాలేదా ! నేను ఎం నేరం చేశారని,శంకర్‌నాయక్ అనే నన్నుఓడించి శిక్షించారని మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మనస్సులోని మాటలను వెల్లడించారు.బుధవారం మండల కేంద్రంలోని బిఅర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండలస్థాయి పార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కేసిఅర్ పాలనలో సబ్బండ వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందన్నారు. నియోజకవర్గంలో తండాలు, ఊర్లు, పట్టణాలు అని చూడకుండా ఎన్నోరోడ్లు వేశామని,మానుకోట గతంలో ఎట్లుండే,ప్రస్తుతం నేను అభివృద్ది చేసిన తరువాత మానకోట ఎట్లుందో ప్రజలే తెల్సుకోవాలన్నారు.ఇవన్నీ చేసిన నన్ను ఓడించినా ప్రజల తీర్పును



గౌరవిస్తామన్నారు.తాను ఓడినా మానుకోట నియోజకవర్గ ప్రజాసేవలో ఉంటూ ఏ కార్యకర్తకు కష్టమొచ్చినా నేనున్నానన్నారు. నాయకులు,కార్యకర్తలు ఓపికతో ఉండాలని మనం ఎవ్వరి జోలికిపోవద్దని,ఎవ్వరన్న మన జోలికి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. పార్టీలో ఉండి బాగుపడిన వారే,పార్టీకి ద్రోహం చేశారని భవిష్యత్‌లో పార్టీయే వారికి తగిని గుణపాఠం చెప్తుందన్నారు.రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి అధికమొత్తంలో గెలుపుదిశలో ఉండేందుకు నాయకులు, కార్యకర్తలు పట్టుదలతో పనిచేయాలని సూచించారు. ఎంపిపిపై అవిశ్వాసం పెడ్తున్నామంటు ఇతర పార్టీ నాయకులు చేస్తున్న ఆరోపను ఖండిస్తున్నామని,మా ఎంపీటీసిలు అందరు మా పార్టీవైపే ఉన్నారని,ఎవ్వరెన్ని కుట్రలు చేసినా నడవవు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి మాదవినవీన్‌రావు, జడ్పిటీసి మేఖపోతుల శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి, వర్కింగ్ అధ్యక్షులు యాసం రమేష్,అర్ఎస్ఎస్ జిల్లాబాలాజీ నాయక్,ఎంపిటీసి ఫోరం మండల అధ్యక్షులు బత్తిని అనీల్‌గౌడ్,స్థానిక సర్పంచ్ బీరవెల్లి యాదగిరిరెడ్డి,ఎంపిటీసి వెన్నాకుల వాణిశ్రీనివాస్,సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు బీముడు,అర్ఎస్ఎస్ మండల కన్వీనర్ కాసం వెంకటేశ్వర్‌రెడ్డి,పిఏసిఎస్ చైర్మెన్లు పోనుగోటి సోమేశ్వర్‌రావు,గుండా వెంకన్న,కసరబోయిన విజయ్‌యాదవ్,వివిద గ్రామాల ఎంపిటీసిలు,సర్పంచ్‌లు,నాయకులు చిర్ర యాకాంతం గౌడ్,రాయిలి ఉప్పలయ్య, రామచంద్రు, పెరుమాండ్ల ఉపేందర్,చిర్ర శ్రీనివాస్,బొల్లు మురళి,లింగమూర్తి,మట్ట సురేష్‌రెడ్డి, అశ్వీన్,ప్రశాంత్,ఎడ్ల మహేష్‌లతో పాటు పలువురు పాల్గోన్నారు.

## తొర్రూరు వార్త

# బడి బయటి పిల్లలపై నిర్వహిస్తున్న సర్వే

*పెద్దవంగర,డిసెంబర్13,ప్రభాతవార్త*

తెలంగాణ విద్యాశాఖ ఆదేశాల మేరకు డిసెంబర్11,2023 నుండి జనవరి10, 2024వరకు బడిబయటి(విద్య మద్యలో మానేసిన) పిల్లలపై కమ్యూనిటి రిసోర్స్ పర్సన్స్ సర్వే నిర్వహించడం జరుగుతుంది. ఈ సర్వేలో భాగంగా బుధవారం మండలంలోని చిన్నవంగర గ్రామంలో ఎస్సి కాలనీలో ఇద్దరు బడి బయటి పిల్లలను గుర్తించారు. వారిలో ఒకరు జలగం మహేష్‌ను చిన్నవంగర ప్రాధమిక పాఠశాలలో 7వ తరగతిలో, మరోకరు యాసారపు రాజేష్‌ను పెద్దవంగర జిల్లాపరిషత్ పాఠశాలలో 9వ తరగతిలో అడ్మిషన్ ఇప్పించి పాఠశాలలో చేర్పించారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి వేముల సంతోష్, ప్రధానోపాద్యాయులు ప్రతాప్‌రెడ్డి, వెంకయ్య, ఉపాద్యాయులు సదయ్య, శ్రీనివాస్, ప్రకాష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

*తొర్రూరు,డిసెంబర్ 13,ప్రభాతవార్త*



నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని టి పి టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు.బుధవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని టిపిటిఎఫ్ భవనంలో జిల్లా ఉపాధ్యక్షులు సోమారపు ఐలయ్య అధ్యక్షతన డివిజన్ స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మేనిఫెస్టిలో పొందుపరిచిన విధంగా ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని,పాఠశాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని అదేవిధంగా త్వరలో మెగా డీఎస్సీ వేసి ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.అదే విధంగా డిసెంబర్ నెలలో టిపిటిఎఫ్ డివిజన్ స్థాయి సభ సమావేశం విజయవంతం కొరకు అందుకు తొర్రూరు,పెద్ద వంగర,నెల్లికుదురు,దంతాలపల్లి,నరసింహుల పేట మండలాల వారికి బాధ్యతలు అప్పజెప్పారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు మండల ప్రధాన కార్యదర్శి ఏర్పుల సైదులు,దంతాలపల్లి మండల ప్రధాన కార్యదర్శి ఎనమాల శ్రీనివాస్,పెద్ద వంగర మండల అధ్యక్షులు సిఎచ్.సతీష్,సీనియర్ కార్యకర్తలు జి,వెంకట్రాం నరసయ్య,కొండం జనార్ధన్,పి,రవీందర్ రెడ్డి,రమేష్,చందా రవీందర్,భోగ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# లబ్దిదారురాలుకు రూ.2లక్షల చెక్కు అందచేత : మేనేజర్ రాజేష్

*నెల్లికుదురు,డిసెంబర్ 13, ప్రభాతవార్త*



స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ప్రమాధవశాత్తు ఆకాల మరణం సంబవిస్తే కుటుంబ బాద్యులకు చెల్లించేందుకుగాను బీమ పిఎంజెజెబివై స్కీంలో లబ్దిదారురాలుకు రూ.2లక్షల చెక్కు అందచేసినట్లు పి. మేనేజర్ రాజేష్ తెలిపారు.బుధవారం విలేకరులతో మాట్లాడుతూ...మండల కేంద్రానికి చెందిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో మండలంలోని రాజుల కొత్తపెల్లి గ్రామానికి చెందిన సిపిఎస్ కేంద్రం నిర్వాహాకులు తూళ్ళ వెంకన్న వద్ద పిఎంజెజెబివై స్కీంలో సంవత్సరానికి రూ.430 చెల్లించి గ్రామానికి చెందిన ఎడమల శ్రీపాల్‌రెడ్డి ఇన్సురెన్సు చేసి,అకాల మరణం సంబవించిన క్రమంలో మృతుని బార్య స్రవంతికి ఈ స్కీంలో రావాల్సిన డబ్బులు రూ.2లక్షల చెక్కును తమ చేతిమీదుగా అందచేసినట్లు మేనేజర్ తెలిపారు. కాగ సంవత్సరానికి ఈ స్కీంలో రూ.1వెయ్యి చెల్లిస్తే, ప్రమాధబీమా రూ.20లక్షలు కుటుంబ సభ్యులకు చెందుతుందని,ఈ ప్రమాధ బీమాను చేసుకుని ఖాతాదారులు దీమాగా ఉండాలని సూచించారు.

# తాపీమేస్త్రీల సంఘం అధ్యక్షుడిగా శ్రీశైలం

**గూడూరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త**

తాపీ మేస్త్రీల సంఘం గూడూరు మండల శాఖ నూతన కార్యవర్గ ఎన్నికను బుధవారం నిర్వహించారు. స్థానిక తాపీ కార్మికుల సంఘం కార్యాలయంలో నిర్వహించిన ఈ ఎన్నికల ప్రక్రియలో మండలశాఖ నూతన అధ్యక్షుడిగా మర్రిమిట్ట గ్రామానికి చెందిన చెల్పూరి శ్రీశైలం, ప్రధాన కార్యదర్శిగా చంద్రుగూడెం ప్రాంతానికి చెందిన ఎండి హుసేన్‌లు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా ఎండి బిక్కంసాబ్, కోషాధికారిగా నాంపల్లి వెంకన్నలు ఎన్నికయ్యారు. అదేవిధంగా మిల్లర్స్ సంఘం అధ్యక్షుడిగా దాసరి ప్రభాకర్, సెంట్రింగ్ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడిగా చెల్పూరి రాజు, ప్రత్యేక కమిటీ సభ్యులుగా సట్ల వెంకన్న, కడ్డుల లక్ష్మీనారాయణ, ఇనుముల వెంకన్న, గౌరవ అధ్యక్షులుగా కత్తి వెంకన్న, చిన్నిలను ఎన్నుకున్నారు. మాజీ ఎంపిపి చెల్పూరి వెంకన్న, సంఘం జిల్లా కార్యదర్శి అంకూస్‌ల ఆధ్వర్యంలో ఈ ఎన్నికల ప్రక్రియ నిర్వహించినట్లు తెలిపారు.








# యువకుడి మిస్సింగ్.. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు.. కేసు నమోదు

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్యాల గ్రామానికి చెందిన బొమ్మ ప్రశాంత్ అనే 30సంవత్సరాల యువకుడు మంగళవారం ఉదయం 10గంటల ప్రాంతంలో జమ్మికుంటకు వెళ్తున్నానని చెప్పి ఏ రాత్రి అయిన ఇంటికి తిరిగిరాకపోవడం, సెల్‌ఫోన్ కూడా స్విచ్ ఆఫ్ రావడంతో తండ్రి తిరుపతి, కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురై అర్ధరాత్రి వరకు తిరిగారు. జమ్మికుంట, ఇల్లందకుంట పోలీస్ స్టేషన్‌లలో జరిగిన సంఘటనపై పోలీస్ అధికారులకు తెలియజేసినప్పటికి ఆ రాత్రి ఎలాంటి లభించకపోవడంతో బుధవారం ఉదయం ఇల్లందకుంట పోలీస్ స్టేషన్‌లో తన కుమారుడు బొమ్మ ప్రశాంత్ కనిపించడంలేదని తండ్రి తిరుపతి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజ్‌కుమార్ తెలిపారు.



పూర్తి వివరాల్లోకి వెళ్తే బొమ్మ ప్రశాంత్ కొంత కాలం క్రితం హన్మకొండ జిల్లా పర్కాల ఆక్సిస్ బ్యాంక్‌లో ఉద్యోగం చేసాడని, ఇటీవల ఆ ఉద్యోగం వదిలిపెట్టి వేరే ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ప్రశాంత్‌కు మూడు సంవత్సరాల క్రితమే హుజురాబాద్ మండలం ఇప్పల్‌నర్సింగాపూర్ గ్రామానికి చెందిన యువతితో వివాహం జరిగిందని, రెండు నెలల క్రితమే వీరికి ఒక కుమారుడు జన్మిం చినట్లు గ్రామస్తులు తెలిపారు. ఉద్యోగరిత్యా ఏం సంపాదన లేదన్న విషయంలో భార్యభర్తల మధ్య కొద్ది రోజులుగా మనస్పర్ధలు వచ్చినట్లు తెలియవచ్చింది. ఏదిఏమైనప్పటికి ప్రశాంత్ మూడు రోజులుగా కనిపించకపోవడంతో రెండు కుటుంబాలలో తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతున్నాయి.

# పాఠశాల స్థలాన్ని ఆట స్థలానికి కేటాయించాలని అధికారులకు వినతి పత్రం

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**

జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని శాంతినగర్ కాలనీలో ప్రాథమిక పాఠశాల చాలా కాలం నుండి పిల్లలు లేక మూతపడింది. అట్టి పాఠశాల ఆవరణలో గత కొంత కాలంగా గ్రామపంచాయతీకి సంబంధించిన నర్సరిని నిర్వహిస్తున్నారు. కానీ మూతపడిన పాఠశాల ఆవరణలో శాంతినగర్ కాలనీ ఏరియాలోని పిల్లలు ఆడుకోవడానికి ఆటస్థలంగా వాడుకొనుటకు అనుమతించాలని మండల తహశీల్దార్ రజిని, మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్, ఎంపిడివో కల్పనకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శాంతి నగర్ కాలనీవాసులు మాట్లాడుతూ మా గ్రామ పరిధిలోని ప్రాథమిక పాఠశాల చాలా సంవత్సరాలుగా పిల్లలు లేరని, మూతవేశారని, ఆ పాఠశాల ఆవరణలో మా గ్రామ సర్పంచ్ స్వంత స్థలంలో నిర్వహించిన నర్సరీని అక్కడ నుండి తొలగించి మా గ్రామంలోని ఇండ్ల మధ్యలో గల పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్నారు. ఈ స్థలంలో నర్సరీ నిర్వహించడం వలన రోజు చెట్లకు నీరు పట్టడం వలన ఆ ప్రాంతం అంతా తేమగా ఉంటుందన్నారు. ఈ క్రమంలో ఆ స్థలంలో పాములు, తేళ్ళు తిరుగుతున్నాయని, మా పిల్లలు అటు వైపుగా వెళ్ళడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. అంతేకాకుండా ఊరు బయట నిర్వహించాల్సిన నర్సరిని మా ఇండ్ల మధ్యలో నిర్వహించడం వలన దీనిని తొలగించమని గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ కి పంచాయతీ కార్యదర్శిలకు గత 2 సంవత్సరముల నుండి రెండు మార్లు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికి వారు ఏ విధమైన చర్యలు తీసుకోకుండా నర్సరిని అలాగే నిర్వహిస్తున్నారని తెలిపారు. ఆ ప్రాంతంలో నర్సరిని తొలగించినచో ఆ స్థలాన్ని మా గ్రామ పిల్లలు ఆడుకొనుటకు ప్లే గ్రౌండ్ గా వినియోగించుకుంటామని, మేము మొరపెట్టుకున్నా కూడా మా మాటలు పట్టించుకోకుండా మమ్మల్నీ బెదిరింపులకు గురి చేస్తున్నారని వారు ఆరోపించారు. అడ్డు వస్తే కేసులు పెడతామని సర్పంచ్, ఉప సర్పంచ్, ఫీల్డ్ అసిస్టెంట్ కార్యదర్శి బెదిరిస్తున్నారని తెలిపారు. ఈ విషయాన్ని పూర్తి స్థాయిలో పరిశీలించి మా ఇండ్ల మధ్యలో నిర్వహిస్తున్న నర్సరీ వలన మాకు మా పిల్లలకు ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున అట్టి నర్సరీని ఇది వరకు నిర్వహించిన స్థలంలోకి లేదా వేరే ఎక్కడైనా నిర్వహించేలా చర్యలు తీసుకుని పాఠశాల స్థలంలో మా పిల్లలు ఆడుకోవడానికి ఆ స్థలం కొరకు వదిలిపెట్టేలా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా అక్కడ జరిగే ప్రమాదాలను నివారించేలా చర్యలు తీసుకుని మాకు న్యాయం చేయగలరని గ్రామస్థులు సాంబయ్య, మధు, రఫీ, సలీం, రమేష్, సారయ్య, కృష్ణ, స్వామి, రియాజ్ తో పాటు తదితరులు కోరారు.

# జమ్మికుంట మండల సాంస్కృతిక సంఘం మండల అధ్యక్షునిగా డాక్టర్ వేముల అశోక్

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

సమాజంలో కలలను ప్రోత్సహించి కళాకారులను సమాజానికి అందించడమే తమ లక్ష్యమని కరీంనగర్ జిల్లా సాంస్కృతిక సంస్థల కళాకారుల సమాఖ్య అధ్యక్షుడు వైఎస్ శర్మ తెలిపారు. హుజురాబాద్ డివిజన్ అధ్యక్షుడు శంకర్ ఆధ్వర్యంలో జమ్మికుంట మండల సాంస్కృతిక కళాకారుల సమాఖ్య నూతన కార్యవర్గం ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా జమ్మికుంట మండలం జగ్గయ్యపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ వేముల అశోక్ ఏకగ్రీవంగా ఎన్నిక కాగా ఉపాధ్యక్షుడిగా రంగు లింగయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మికుంట మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఉన్నటువంటి కళాకారులను గుర్తించి వారిని ప్రోత్సహించి వారి ప్రతిభను బట్టి కలను చూపించే అవకాశం ఇస్తున్నామని, దీన్ని మండల ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు.



జిల్లా ఉపాధ్యక్షులు బోళ్ళ కొమురెల్లి, డైరెక్టర్ నర్సింగోజు, రవీంద్ర చారి, వీణవంక మండల గౌరవ అధ్యక్షుడు రామస్వామి, అధ్యక్షుడు గడ్డం నారాయణ, గోనెల సమ్మయ్య, దూలం సురేష్, శంకరపట్నం మండల అధ్యక్షులు పడాల సత్తన్న, వల్భాపూర్ గ్రామ గౌరవ అధ్య క్షులు రాజమౌళి గౌడ్, మాజీ సర్పంచ్ కొమురయ్య, నాం పల్లి కొమురయ్య పాల్గొన్నారు.

# మండలంలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు



**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండలంలోని ఎంపిపిఎస్ టాకీస్ ఏరియా పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమం నిర్వహించుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా పాఠములను బోధించారు. భారత మొదట ప్రధాని జవహార్ లాల్ నెహ్రూ అభిప్రాయపడినట్లు, భారతదేశంలో ప్రజాస్వామ్యం నిరాటకంగా కొనసాగాలంటే పాఠశాలలోని తరగతి గదిలో విద్యార్థులలో పరిపాలన అనుభవాలను అభివృద్ధి చెందాలని అభిప్రాయబడిన్నారు. స్వయం పరిపాలన దినోత్సవంలో భాగంగా విద్యార్థులలో పరిపాలన నైపుణ్యాలు పెరిగి రేపటి భావి భారత పౌరులుగా భారతదేశ అభివృద్ధిలో విద్యార్థులు భాగస్వాములుగా అవుతారని ముఖ్య అధితిగా హాజరైన జడ్‌పిహెచ్ఎస్ బాయ్స్ కమలాపూర్ ప్రధానోపాధ్యాయులు ఎం. రాజ మల్లయ్య అభిప్రాయబడ్డారు. ఈ కార్యక్రమంలో మండల నోడల విద్యాధికారి శ్రీధర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పిడబ్ల్యూసి పవన్ కుమార్‌లు మాట్లాడుతూ విద్యార్థులు తమ ఎంపిక చేసుకున్న గోల్స్‌ని సాధించాలని, దానికి తగట్టుగా ఉపాధ్యాయులు, విద్యార్థులను సంసిద్ధులుగా చేయాలని కోరారు. విద్యార్థులు విషయ పరిజ్ఞానం పెంపొందించుకోవడానికి తరగతి వారి సామర్థ్యాలు సాధించడానికి, ఉన్నత లక్ష్యాలు అందిపుచ్చుకోవాలని ఉపాధ్యాయులు, తోటి సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని సిబ్బందిని కొనియాడారు. మౌళిక వసతుల పట్ల విద్యార్థుల అకాడమిక్ స్టాండర్స్ పట్ల పై అధికారులు మా పాఠశాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపి డాక్టర్ నాగ వంశీ, ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన తిరునహరి శ్రీనివాస్, ఎస్‌జిటి గూడూరు, ఎస్ ప్రకాష్ బాబు, రిసోర్స్ పర్సన్ ఎంపిపి ఎస్. కమలాపూర్, ఉపాధ్యాయులు జె. కాంతయ్య, సిహెచ్ మమత, సిఆర్‌పిలు సుభాష్, శ్రీనివాస్, ఎంఆర్‌సి సిబ్బంది స్వర్ణ, స్రవంతి, ఐఆర్‌పి రవి, పాఠశాల విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు, ఎస్ఎంసి చైర్మన్, పాల్గొన్నారు.

# నర్సరీ పెంపకం పై శిక్షణ కార్యక్రమం

## డిఆర్‌డివో శ్రీనివాస్ కుమార్

**కమలాపూర్, ప్రభాత వార్త:**

మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు ఆదేశాల మేరకు కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామపంచాయతీ నర్సరీ యందు నర్సరీ పెంపకం, నిర్వాహణపై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్ యాదవ్, ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో నర్సరీ నిర్వహణపై ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు ఉపాధీ హామీ సిబ్బందికి, వన సేవకులకు, విత్తన సేకరణ, విత్తనాలు నాటే విధానం, బ్యాగులలో మట్టి నింపడం మొదలగు అన్ని అంశాలపై పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగింది.

# నిరుద్యోగులకు పరిశ్రమల స్థాపనపై అవగాహన

<u>మొదటి పేజి తరువాయి :</u>

సదస్సు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఈ అవగాహన సదస్సు కార్యక్రమాన్ని డైరెక్టర్ కెవిఐసి పీఎంఈజిపి హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని అన్నారు. అవగాహన సదస్సు ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశపు హాలులో నిర్వ హించనున్నట్లు పేర్కొ న్నారు. పీఎంఈజిపి అవ గాహన సదస్సును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకో వాలని కోరారు. ఈ పథకానికి 18 సంవత్సరాలు నిండిన వారు అర్హులని, తయారీ రంగ పరిశ్రమలకు రూ. 50 లక్షల లోపుఉ, సేవా రంగానికి రూ. 20 లక్షల లోపు



పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవచ్చునని, ఎస్సీ ఎస్టీ ఓబీసీ దివ్యాంగులు, మహిళలకు 5 శాతం, జనరల్ అభ్యర్థులు 10 శాతం తొలుత పెట్టుబడిగా వ్యయంగా చెల్లించా ల్సి ఉంటుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని అభ్య ర్థులకు 35 శాతం రాయితీని ఇస్తారని, ఈ పథకంలో వ్యవసాయం, సేవలు, మినరల్ వాటర్, నిర్మాణ రంగ, ఆహార ఉత్పత్తుల తయారీ పరిశ్రమలకు ఆదరణ బాగుందని, ఈ యూనిట్లను ఏర్పాటు చేసుకుంటే ప్రయోజనం ఎక్కువగా ఉంటు ందని తెలిపారు. తీసుకున్న రుణాన్ని 3 నుండి 7 ఏళ్ల లోపు లబ్ది దారుడు చెల్లించుకునేందుకు అవకాశం ఉంటు ందని, జిల్లా పరిశ్రమల శాఖ, కేవీఐసీ, కేవీఐబీ అధికారులు సంయు క్తంగా పీఎంఈజీపీ పథకంపై విస్తృత ప్రచారం కల్పిస్తు న్నామని వివరించారు.

# అంకితభావంతో ప్రజలకు సేవలందించాలి

<u>మొదటి పేజి తరువాయి :</u>

ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఎస్పి మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికల్లో పోలీస్ అధికారులు, సిబ్బంది ఎంతో ప్రతిష్టాత్మకంగా విధులు నిర్వహించారని వారికి అభినందనలు తెలిపారు. ఇదేవిధంగా ముమ్ముందు విధులు నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకరావాలని అన్నారు. అనంతరం జిల్లా పోలీస్‌స్టేషన్‌లలో అమలుపరిచే 17ఫంక్షన్ వర్టికాల్స్ గురించి ఆయా సంబందిత వర్టికల్ ఇంచార్జ్ అధికారితో మాట్లాడించి ఏమైనా లోటుపాట్లపై చర్చించారు. ప్రతి పోలీస్‌స్టేషన్‌లో అన్ని ఫంక్షన్ వర్టికల్స్ అమలయ్యేలా చూడాలన్నారు. ముఖ్యంగా రెసిప్షన్ సెంటర్, ఈకాప్‌రైటర్స్, కోర్టు డ్యూటి ఆఫిసర్స్ చేయు విధుల గురించి చర్చించారు. తరచూ నేరాలకు పాల్పడే నిందితులను బైండోవర్ చేయాల న్నారు. గతంలో పోలీస్‌స్టేషన్‌లలో ఉన్న కేసులను, పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలు తెలుసుకొని త్వరగా చేదించాలన్నారు. కేసులు నమోదైన వెంటనే చార్జ్ షీట్‌లను కోర్టులో దాఖలు చేసి కోర్టు క్యా లెండర్ నెంబర్‌లను పొందాల న్నారు. ఎఫ్‌ఎస్‌ఎల్ రిపోర్టు పెండింగ్‌లో లేకుండా చూసుకోవాలని, సిఐలు ప్రతి వారం పోలీస్‌స్టేషన్‌లను సందర్శించి నేరసమీక్ష నిర్వహించాలన్నారు. అదేవిధంగా పోలీస్ కళాబృందం ద్వారా కమ్యూనిటి పోలి సింగ్, నేనుసైతం, షీటీం కార్యక్రమాల ద్వారా, డయల్100, మహిళలపై జరిగే నేరాలు, మూఢ నమ్మకాలు, ట్రాఫిక్ నియమాలు, రోడ్డుభద్రత నియ మాలు, సైబర్ నేరాలు, వివిధ చట్టాలపై నిరంతరం అవగాహన కార్యక్రమాలు కొనసా గించాలన్నారు. ఈ సమీక్షలో జిల్లా అదనపు ఎస్పి జోగుల చెన్నయ్య,




డిఎస్పిలు తీర్థాల సత్యనారాయణ, వెంకటేశ్వరబాబు, సైబర్‌క్రైమ్ డిఎస్పి శ్రీనివాస్, ఎస్.బి సిఐ బాలాజీ వరప్రసాద్, ఐటిసెల్ ఇన్‌స్పెక్టర్ నరేందర్, డిసిఆర్‌బి సిఐ శ్రీనివాస్, సిఐలు, ఎస్సైలు, ఐటికోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సహకారంతో పట్టణ అభివృద్ధి

**ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి**

*<u>పరకాల,డిసెంబర్ 13,ప్రభాతవార్త:</u>*

పరకాల పట్టణాన్ని విద్యా వ్యాపార వాణిజ్య రంగాలలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే అభివృద్ధి ముందు ఉండేలా కృషి చేస్తానని అందుకు పట్టణ ప్రజలతో పాటు వ్యాపార వేత్తలు కూడా తనకు సహకరించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి కోరారు.బుదవారం పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల పట్టణానికి చెందిన వ్యాపార వాణిజ్య వేత్తలతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి సమావేశం నిర్వహించారు.పరకాల పట్టణాభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై వారితో చర్చించారు.ఈ సందర్భంగా వాణిజ్య వ్యాపార వేత్తలు నూతనంగా గెలుపొందిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి సన్మానించారు.అనంతరం పరకాల పట్టణంలో పేరుకుపోయిన సమస్యలను వివిరిస్తూ పరకాల పట్టణాన్ని ముఖ్య పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చేయాలని విద్యా,వైద్య మౌళిక సదుపాయాల వికాస కేంద్రంగా పరకాలను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ వ్యాపార వాణిజ్య వేత్తల సహకారంతో పరకాల పట్టణంలోని అన్ని వర్గాల సమస్యల



పరిష్కారానికి కృషి చేస్తూ పరకాల పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.పట్టణ వ్యాపారులు అందించే సలహాలు సూచనలకు అనుగుణంగా అవసరమైన నిదులు ప్రభుత్వం నుంచి ఎక్కువ మొత్తంలో తీసుకువచ్చి నగర స్థాయిలో పరకాల పట్టణాన్ని ముఖ్య పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చేయాలని విద్యా,వైద్య మౌళిక సదుపాయల వికాస కేంద్రంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే అభివృద్ధిలో ముందు ఉండేలా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు దొమ్మటి సాంబయ్య, ఎంపిపి స్వర్ణలత,పట్టణ అద్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ సమ్మక్క, సారలమ్మ జాతరకు

# నిధులు కేటాయించండి

**సిఎంకు వినతి పత్రం అందజేసిన మంత్రి కొండా సురేఖ**

*<u>ప్రభాత వార్త ప్రతినిధి, వరంగల్</u>*

ఆసియాలోనే అతిపెద్ద జాతరైన సమ్మక్క, సారలమ్మ జాతర రాబోయే సంవత్సరం ఫిబ్రవరి 21 నుంచి నిర్వహించనున్నారు. సమ్మక్క, సారలమ్మ మేడారం జాతర స్థలాల్లో భక్తులకు మౌలిక సదుపాయాలను కల్పించడానికి అలాగే యాత్రికుల కోసం షాపింగ్ కాంప్లెక్స్, విశ్రాంతి గదులు, తాగునీటి నిర్మాణాలు మండపం వంటి శాశ్వత సౌకర్యాలను ఏర్పాటు చేయడం కోసం నిధులు మంజూరు చేయాలని, ఆ పనులు చేపట్టేందుకు వీలుగా బడ్జెట్ మంజూరు కోసం శాఖ వారీగా ప్రతిపాదించిన ప్రతిపాదనలను దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బుధవారం క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. అందుకు సానుకూలంగా స్పదించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీలైనంత త్వరగా నిధులు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు.



# కొత్తరేషన్ కార్డులపై కోటి ఆశలు

<u>మొదటి పేజి తరువాయి :</u>

రాష్ట్రంలో ఇటీవల కొత్త ప్రభుత్వం ఏర్పాటుతో మళ్లీ కొత్త రేషన్ కార్డులపై ప్రజల్లో కొండంత ఆశలు చిగురిస్తున్నాయి. కాంగ్రెస్ సర్కారు ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాల హామీతో అధికారంలోకి రాగా, వీటిని వీలైనంత త్వరగా అమలు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. అయితే ప్రభుత్వ పథకాలు అమలు చేసే ఆయా పథకాలకు రేషన్ కార్డులు కీలకమైతే మాత్రం తమకు నిరాశ తప్పదని, వాటిని ఇప్పటి వరకు పొందని వారు ఆందోళన చెందుతున్నారు. దీనికి కారణం పది సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు న్యాయం జరిగేలా రేషన్ కార్డులను ప్రక్షాళన చేసి నిరుపేదలకు కొత్త రేషన్‌కార్డులు అందిస్తామని గత ప్రభుత్వం ప్రజలను మభ్య పెట్టిన విషయం తెలిసిందే. కాగా ప్రస్తుతం ఏర్పాటైన కొత్త ప్రభుత్వంలోనైనా తమకు కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని కోరుతున్నారు. రేషన్‌కార్డులు లేక ఏళ్ల తరబడి అర్హులైన నిరుపేదలు సంక్షేమ పథకాలకు తాము దూరమయ్యామని, రేషన్ బియ్యం పొందలేక పోతున్నామని పలువురు వాపోతున్నారు. పేదల పార్టీగా గుర్తింపు పొందిన కాంగ్రెస్ పార్టీ ఇపుడు మళ్లీ అధికారంలోకి రాగానే ప్రజలకు కొత్త రేషన్ కార్డులపై కొత్తగా ఆశలు చిగురిస్తున్నాయి. ఇప్పటికైనా అసలైన నిరుపేదలకు అర్హులైన వారికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందేవిధంగా కాంగ్రెస్ సర్కారు వీలైనంత త్వరగా కొత్త రేషన్ కార్డులు జారీ చేసినట్లయితే అధికారంలో ఉన్నా, లేకపోయినా పేదల పక్షా కాంగ్రెస్ పార్టీ నిలబడుతుందని ప్రజలు భావిస్తున్నారు. తెల్లరేషన్ కార్డు జారీపై పలువురి విమర్శలు గత కొంతకాలంగా ప్రజా సంఘాలతో పాటుకొంతమంది మేధావులు మాత్రం ఈ తెల్ల రేసన్ కార్డుపై పలు వివాదాలు లేవనెత్తారు. గత ప్రభుత్వంలో అసలైన నిరుపేదలు అలాగే అర్హులైన వారికి కాకుండా బహుళ అంతస్తులు, కార్లు, లెక్కకు మించి సొంత స్థలాలు, అలాంటి వారు రేషన్ బియ్యాన్ని అమ్ముకోవడం వల్ల నిరుపేదలకు చెందాల్సిన ఈ రేషన్ బియ్యం పక్కదోవ పడుతున్నాయనే విమర్శలు రాష్ట్ర వ్యాప్తంగా వెల్లువెత్తాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆధార్‌కార్డు అనుసంధానంతో పర్యవేక్షణ చేసి ఎన్నో ఏండ్లుగా ఎదురు చూస్తున్న అర్హులైన పేదవారికి కొత్త రేషన్ కార్డులు అందజేసి ప్రక్రియను వేగవంతంగా మొదలు పెట్టాలని ప్రజలతో పాటు ప్రజాసంఘాలు ఆకాంక్షిస్తున్నాయి.

## నిర్ధేశిత గడువులోగా వెజ్, నాన్‌వెజ్

# మార్కెట్ పనులు పూర్తి చేయాలి

**బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా**

**బిల్లులు చెల్లింపుల నిమిత్తం**

**పూర్తయిన పనులు పరిశీలన**

*<u>ప్రభాత వార్త ప్రతినిధి, వరంగల్</u>*

గ్రేటర్ వరంగల్ మహానగరంలో జరుగుతున్న వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ నిర్మాణాన్ని నిర్ధేశిత గడువులోగా పూర్తి చేయాలని జిడబ్ల్యుఎంసి కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. వరంగల్ లక్ష్మిపురం మార్కెట్‌లో ఆధునాతంగా నిర్మితమవుతున్న సమీకృత వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ నిర్మాణ పనులను కమిషనర్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రూ.24 కోట్ల వ్యయంతో నాన్‌వెజ్ మార్కెట్ నిర్మాణ పనులు చేపట్టి కొనసాగించడం జరుగుతున్నది, గడువులోగా ఆ నిర్మాణ పనులు పూర్తి చేయాల్సిన అవసరం ఉందని కమిషనర్ సూచించారు. అనంతరం వరంగల్ శంభునిపేట నాగమయ్య ఆలయ సమీపంలో నిర్మితమైన అంతర్గత సిసి రోడ్డును, తెలంగాణ కాలనీ శంభుని పేటలో కొత్తగా నిర్మించిన సిసి రోడ్డు, డ్రైన్ పనుల సంబంధిత బిల్లులు చెల్లింపు కోసం ఆ పనులను, కరీమాబాద్ ప్రాంతంలో ఇటీవల నిర్మితమైన కమ్యూనిటీ హాల్‌ను బిల్లుల చెల్లింపుల నిమిత్తం కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం కరీమాబాద్ కీర్తిబార్ వద్ద నిర్మించిన కల్వర్టు అప్రోచ్ రోడ్డు నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఇ రవికిరణ్, ఏఈలు హబీబ్, ముజామిల్ ఖాన్, వర్క్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాసరావు, సుధాకర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

